

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV

STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా





సంపుటి - 06 | సంచిక 120 | ఎడిటర్ : బరిగెల శివ | శుక్రవారం 28, మార్చి 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


# పాస్టర్ హత్యపై స్పష్టత ఇవ్వని ప్రభుత్వం





మీడియా ఛానల్స్ తప్పుడు ప్రచారాలను ఆపాలి

కేసు విచారణలో కొనసాగుతుండగా యాక్సిడెంట్ అని ఎందుకు తెస్తున్నారు ?

పగడాల ప్రవీణ్ హత్య కేసులో ఇంకా కొనసాగుతున్న ఉత్కంఠ

"హత్య ఆనవాళ్లు స్పష్టంగా కనిపిస్తున్నప్పటికి విచారణ వేగవంతంలో లోపంముంది

అనుమానాస్పద మృతా... యాక్సిడెంట్ మృతా... నిర్ధారించలేకపోతున్న అధికార యంత్రంగాలు

పోస్టుమార్టం నివేదికలో దాడి వివరాలు తేల్చబడేనా!.?

పోస్టుమార్టం నివేదికను మార్చే కుట్రలు జరుగుతున్నాయా.!

సరిగ్గా క్రైస్తవ శ్రమదినాల్లోనే పాస్టర్ పగడాలను హతమార్చారు.

ప్రపంచ క్రైస్తవం పగడాల హత్యపై కన్నీరు పెడుతుంది.

హత్య దర్యాప్తును వేగవంతం చేసి త్వరితగతిన చేదించండి.

పగడాల కుటుంబానికి దిక్కెవరు : డాక్టర్ బరిగెల శివ



డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

తెలుగు రాష్ట్రాల్లోని క్రైస్తవులనే కాకుండా దేశవ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా క్రైస్తవ సమాజాన్ని ఒక్కసారిగా దుఃఖసాగరంలోనికి నెట్టివేసిన సంఘటనలో భాగంగా పాస్టర్ రెవరెండ్ పగడాల ప్రవీణ్ హత్య కేసు సంచలనంగా మారిందని డాక్టర్ బరిగెల శివ తన బాధను వ్యక్తపరిచారు. జరిగిన సంఘటన పట్ల అత్యంత

- మిగతా 5లో..



## అసెంబ్లీ సమావేశాలతో ఉపయోగమెవరికి

సమావేశాల చర్చల్లో అసెంబ్లీ గౌరవాన్ని గంగలో కలుపుతున్నారు

కాంట్రాక్టు టెండర్ల రూపంలో పర్సంటేజీలు దంచుకుంటున్న మంత్రులు, నాయకులు ఎవరు

అధికారులు స్వేచ్ఛగా ప్రజలకు న్యాయం చేయలేకపోతున్నారు

కులాన్ని బట్టి గౌరవం ఇస్తున్నారు

సైబరాబాద్ ప్రాంతంలోని భూములు ఎవరివశం అయ్యాయి

హైదరాబాదును దోచుకుంటున్న మంత్రేవరు

ఎండాకాలం మంచినీటి సమస్యను అదిగమించేది ఎలా

మంత్రులకు.... నాయకులకు స్వేచ్ఛ ఉందా.!

పేదలకు అందించాల్సిన సంక్షేమ పథకాల అమలుపై దృష్టి పెట్టండి

డాక్టర్ బరిగెల శివ

6



డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

## అసెంబ్లీలో కాగ్ నివేదికను ప్రవేశపెట్టిన ఆర్థికశాఖ మంత్రి భట్టి

బడ్జెట్ వివరాలను వివరించిన సర్కార్

హైదరాబాద్, మార్చి27(జై భీమ్ న్యూస్):

అసెంబ్లీ సమావేశాల్లో చివరిరోజు రేవంత్ రెడ్డి సర్కారు గురువారం కాగ్ నివేదికను ప్రవేశపెట్టింది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఫైనాన్స్ అకౌంట్స్, అప్రోప్రియేషన్ అకౌంట్స్‌పై కాగ్ నివేదిక సమర్పించగా దానిని, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టారు. ఇందులో 2023-24 బడ్జెట్ అంచనా రూ.2,77,690 కోట్లు కాగా, చేసిన వ్యయం రూ.2,19,307 కోట్లుగా చెప్పారు. గత ఐదేళ్లలో 4లక్షల 3వేల 664 కోట్ల అప్పులు చేసినట్టు సదరు కాగ్ రిపోర్టులో వెల్లడైంది. 2023-24 ఏడాదిలో పబ్లిక్ మార్కెట్ నుంచి రూ. 49,618 కోట్ల అప్పులు తీసుకున్నట్టు కాగ్ పేర్కొంది. గత ఏడాది కాలంలో 200 శాతం పరిధి పెరిగినట్లు తెలిపింది. పలు కార్పొరేషన్ల ద్వారా తీసుకున్న అప్పు రూ.2 లక్షల 20 వేల కోట్లని వెల్లడించింది. వేతనాల కోసం రూ.26,981 కోట్లు ఖర్చు చేసినట్టు కాగ్ రిపోర్ట్‌లో వెల్లడైంది. ప్రభుత్వ ఖజానాకు పన్ను ఆదాయం నుంచే 61.89 శాతం నిధులు వస్తున్నాయని, 2023-24లో కేంద్రం నుంచి వచ్చిన గ్రాంట్లు రూ.9,934 కోట్లని కాగ్ వెల్లడించింది. రెవెన్యూ రాబడుల్లో 45% సర్కారీ ఉద్యోగుల వేతనాలకు తెచ్చిన అప్పులకు వడ్డీ చెల్లింపులు, పెన్షన్లకే ఖర్చవుతోందని నివేదికలో తెలిపింది. 2023-24లో రెవెన్యూ మిగులు రూ.779 కోట్లని, లోటు రూ49,977 కోట్లుని స్పష్టం చేసింది. ప్రభుత్వ ఖజానాకు పన్ను ఆదాయం నుంచే 61.89 శాతం నిధులు వస్తున్నాయని, 2023-24లో కేంద్రం నుంచి వచ్చిన గ్రాంట్లు రూ.9,934 కోట్లని కాగ్ వెల్లడించింది. రెవెన్యూ రాబడుల్లో 45% సర్కారీ ఉద్యోగుల వేతనాలకు తెచ్చిన అప్పులకు వడ్డీ చెల్లింపులు, పెన్షన్లకే ఖర్చవుతోందని నివేదికలో తెలిపింది. 2023-24లో రెవెన్యూ మిగులు రూ.779 కోట్లని, లోటు రూ49,977 కోట్లుని స్పష్టం చేసింది. 2023-24లో స్థానిక సంస్థలు, ఇతర సంస్థలకు రూ.76,776 కోట్లు చెల్లింపులు జరిగాయని, 11% పెరుగుదల స్థానిక సంస్థలు, ఇతర సంస్థలకు ప్రభుత్వం నిధుల పెంపుదలగా చెప్పింది. 2022-24లో ప్రభుత్వం తీసుకున్న అప్పు రూ.53,144 కోట్లుగా కాగ్ వెల్లడించింది. బడ్జెట్ అంచనాలో 79 శాతం వ్యయం అయిందని, ఆమోదం పొందిన బడ్జెట్ కంటే అదనంగా అంచనాల్లో 33 శాతం ఖర్చు కాగా, ఇది రూ.1,11,477 కోట్లుగా కాగ్ నివేదికలో వెల్లడైంది.



## 2027 నాటికి పోలవరం పూర్తి

నిర్వాసితులను పూర్తిగా ఆదుకుంటాం

ఎవరికీ అన్యాయం జరగకుండా చర్యలు

కూటమి అధికారంలోకి వచ్చార 829 కోట్లు జమ

పోలవరం నిర్వసితులతో సిఎం చంద్రబాబు

పనులు సకాలంలో పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు హెచ్చరిక



6


## అక్రమ వలసదారులకు ఇదేమీ ధర్మసత్రం కాదు

చట్టబద్ధంగా వచ్చే వారికి స్వాగతం పలుకుతాం

దేశాభివృద్ధికి సహకరించే వారికి మద్దతు ఉంటుంది

ఇమ్మిగ్రేషన్ బిల్లుపై చర్చలో హోంమంత్రి అమిత్ షా

6



## కేంద్ర ఏకపక్ష నిర్ణయాలను వ్యతిరేకిస్తాం

అన్ని రాష్ట్రాల ప్రభుత్వాల అనుమతి తీసుకున్నాకే డీలిమిటేషన్ విధానాన్ని నిర్ణయించాలి

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రం పక్షపాతం లేకుండా నిధులు ఇవ్వాలి

ప్రాజెక్టుల నిర్మాణం నిధులు లేక ఇంకా పెండింగ్ లోనే ఉంది

రాష్ట్రాల ప్రయోజనం కొరకు మాత్రమే లోక్ సభ స్థానాలను పెంచాలి

అసెంబ్లీ సమావేశాల్లో క్లారిటీ ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి

వివరాలు 5లో

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# సంపాదకీయం

## వ్యవసాయ సంక్షోభ సవాళ్లు !

వ్యవసాయాభివృద్ధికి ఎంతచేసినా తక్కువే. ధాన్యం పండిస్తున్న రైతన్నలను కాపాడుకుంటేనే మనకు నోట్లోకి ముద్దపోతుంది. కార్పోఏట్ కంపెనీలను మించి వారికి రాయితీలు ఇవ్వడం కూడా మంచిదే. వ్యవసాయికంగా దేశాన్ని బలోపేతం చేస్తే..అనుబంధరంగాలను ప్రోత్సహిస్తే దేశంలో ఆకలిచావులు ఉండవు. ధాన్యానికి కొదవ ఉండదు. పండిన పంటలను తక్కువ ధరలకు ప్రజలకు అందించేలా కూడా కార్యాచరణ ఉండాలి. ఈ విషయంలో కేంద్ర రాష్ట్రాలు కలిసి వ్యవసాయాభివృద్ధికి, రైతుల సంక్షేమానికి బృహత్ ప్రణాళిక రచించాలి. వ్యవసాయానికి ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఉచిత విద్యుత్ ఇస్తున్నారు. సబ్సిడీలు అందిస్తున్నారు. ధాన్యం సజావుగానే కొంటున్నామని అంటున్నారు. పాలకులు, ప్రతిపక్ష నేతలు రైతుజపం చేస్తున్నా వారి జీవితాలు మాత్రం బాగుపడడం లేదు. నిరతంర ఉచిత విద్యుత్ ఇస్తున్న తెలంగాణ తరహాలో దేశవ్యాప్తంగా ఇస్తామని అప్పట్లో కెసిఆర్ ప్రకటించారు. అయితే ఇదొక్కటే సరిపోదు. నదుల అనుసంధానం ద్వారా ముందుగా నిరంతరంగా నీటి సరఫరా జరగాలి. ఎరువులు, విత్తనాలను అందుబాటులో ఉంచాలి. పండించిన పంటలను సక్రమంగా కొనుగోలు చేయాలి. పంటలు కొనుగోల చేయకుండా ఉచిత విద్యుత్,నీటితీరువా రద్దు, రైతుభరోసా వంటి కార్యక్రమాలు అమలు చేసినా లాభం లేదు. ఇకపోతే ఉచిత విద్యుత్ ఇస్తున్న కారణంగా...సరఫరాకు తగ్గట్లుగా ఉత్పత్తి కూడా ముఖ్యమే. దేశంలో సరిపడా విద్యుత్ ఉందా లేదా అన్న ఆలోచన చేయాలి. ఉత్పత్తి అవకాశాలు పెంచుకోవాలి. సోలార్ విద్యుత్‌కు ప్రాధాన్యం ఇవ్వాలి. అప్పుడే విద్యుత్ సమృద్ధిగా లభ్యత కాగలదు. అనేక గ్రామాలకు, ఇప్పటికీ విద్యుత్ సరఫరా లేదు. అలాంటప్పుడు పంపిణీతో పాటు, లభ్యత కూడా సవాల్ కానుంది. ముందుగా దేశంలో నిరంతర విద్యుత్ ఉత్పత్తి కోసం కృషి జరగాలి. ఉన్న విద్యుత్‌ను ఇప్పుడు సరఫరా చేయడానికే సరిపోదు. విద్యుత్ ఉత్పాదకత పెంచకుండా ఉచిత విద్యుత్ సాధ్యం కాదని కూడా పాలకులు తెలుసుకోవాలి. అయితే రైతుల ఆత్మహత్యలపై నివేదికలను పట్టించుకోవడం లేదు. అధికశాతం ప్రజల జీవనాధారమైన వ్యవసాయరంగం పట్ల, రైతుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యతా రహితంగా వ్యవహరిస్తున్నాయన్న విమర్శలు ఉన్నాయి. విద్యుత్ నియంత్రణ బిల్లుకు నడుం బిగించిన కేంద్రం రాష్ట్రాలపై ఒత్తిడి తెస్తోందన్న విమర్శలు ఉన్నాయి. విద్యుత్ నియంత్రణ అంతా ఇక కేంద్రం చేతిలోకి వెళితే రాష్ట్రాలపై విద్యుత్ భారం తడిసి మోపెడు కానుంది. వ్యవసాయ రంగంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని, అగ్రి బేస్డ్, ప్రాసెసింగ్ పై దృష్టి పెట్టామని, వంటనూనె గింజల ఉత్పత్తిపైనా ప్రధాని మోడీ గతంలో చేసిన ప్రకటన ఎలాంటి పురోగతి సాధించలేదు. ఎందుకంటే ఏడున్నరేళ్లుగా ఈ రంగంలో మార్పులు ఉంటే అన్నధాన్యాల ధరలు దిగి రావాలి. కానీ అలాంటి దేమీ లేదు. నిజానికి రైతులు ఉద్యమించడం వల్ల..మోడీ సాగుచట్టాలను ఉపసంహరించు కున్నారు. ఇప్పటికీ ధాన్యం కొనుగోళ్లు సాగక రైతులు ఆందోళనకు గురవుతున్నా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించు కోవడం లేదు. ఇంతకన్నా నిర్లక్ష్యం మరోటి ఉండదు. ఆరుగాలం కష్టించి పంటలు పండిస్తున్న రైతులు కాడి దించితే మనకు కడుపులో ముద్దకూడా దిగదని గుర్తించాలి.ఈ కార్పోరేట్ల ఉత్పత్తులు మన ఆకలి తీర్చవని తెలుసుకోవాలి. రైతులకు సంబంధించి తీసుకుంటున్న చర్యలు ఫలితం ఇవ్వడం లేదు. ఇలాంటి సందర్భంలో రైతులకు మేలు చేయాలనుకుంటే సాగుచట్టాలపై విస్తృతంగా దేశవ్యాప్తంగా కాకున్నా కనీసం పార్లమెంటులో చర్చ సాగేది. నిజానికి దేశంలో నూనెగింజల ఉత్పత్తి పెరిగితే నూనెధరల పెరుగుదల జరిగేది కాదు. అందుకే వ్యవసాయ రంగం పురోగమించ డానికి తీసుకుంటున్న చర్యలు మాత్రం గొప్పగా లేవనే చెప్పాలి. ప్రధానంగా దిగుబడులు తీవ్రంగా దెబ్బతీస్తున్నా వాటిని నిరోధించి, దేశీయంగా వ్యవసాయ ఉత్పత్తులను ప్రోత్సహించడంలో కేంద్రం విఫలం అవుతోంది. వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతులను తగ్గించి, సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించడం, గిట్టుబాటు ధరలు కల్పించడం వంటివన్నీ మాటలకే పరిమితం అయ్యాయి. దేశంలో వ్యవసాయరంగం అత్యంత సంక్షోభంలో కూరుకుని పోయి ఉన్న సమయంలో ఈ భారీ దిగుమతులు జరగడం గమనార్హం. చెప్పాలంటే, ఇంత భారీ మొత్తం దిగుమతుల కోసం ఖర్చు చేయకుండా, భారతీయ రైతారగంపై ఖర్చు చేసి ఉంటే పరిస్థితి ఎంతోకొంత మెరుగుపడి ఉండేది. అన్ని ప్రభుత్వాలూ రైతన్నను ఆదుకోవడం గురించీ, వ్యవసాయాభివృద్ధి గురించీ గొప్ప ఉపన్యాసాలు, హామీలు ఇవ్వడంతోనే సరిపెడు తున్నాయనే విషయం వాస్తవ పరిస్థితులను గమనించినప్పుడు అర్థం అవుతుంది. కేవలం ఒక్క సంవత్స రంలోనే దేశీయ వ్యవసాయానికి కేటాయించిన బడ్జెట్‌కన్నా మూడు రెట్లు ఎక్కువగా ఆహార ధాన్యాలను మనం దిగుమతి చేసుకున్నామంటే, మన నేతలు ఆ రంగం పట్ల ఎంత శ్రద్ధ పెడుతున్నారో అర్థమవుతుంది. హరిత విప్లవం నుంచి లబ్ధిపొంది, ఆహార ధాన్యాలలో స్వయం సమృద్ధిని సాధించిన దేశం ఇప్పుడు ఆ ఫలాలను నిర్లక్ష్యంగా జారవిడుచుకుంటూ, ఆహార ధాన్యాల దిగుమతిదారు అవుతోంది. పసుపు విప్లవాన్ని అది కావాలని ధ్వంసం చేసిన కారణంగా ఏర్పడిన ఫలితాల నుంచి మనం ఎలాంటి పాఠాలనూ నేర్చుకోలేదు. వంట నూనెల విషయంలో ఈ విప్లవం కారణంగా స్వయం సమృద్ధి సాధించిన మనం దశలవారీగా దిగుమతి సుంకాన్ని దాదాపుగా సున్నాకు దించిన నేపథ్యంలో మార్కెట్లోకి దిగుమతి ఉత్పత్తులు వెల్లువలా వచ్చిపడ్డాయి. వంట నూనెలు 60 శాతం దిగుమతి చేసుకుంటున్నాం. పెరుగుతున్న ఆహార ధరలను నియంత్రించేందుకు దిగుమతులు అవసరమన్న వాదనను అడ్డం పెట్టుకొని, విధానకర్తలు చౌకైన, సబ్సిడీ ఇచ్చిన వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతులను అనుమతిస్తున్నారు. దేశంలో మంచి పంటలు పండి నప్పటికీ, దిగుమతులు వెల్లువలా వచ్చి పడుతున్నాయి. దిగుమతులు ఎంత ఎక్కువగా వచ్చి పడితే, అది అంతగా సన్నకారు రైతుల జీవనోపాధిపై వేటు పడుతుంది. తమ ఉత్పత్తిని అమ్ముకోలేక, సన్నకారు రైతులు వ్యవసాయాన్ని వదిలి, చిన్నచిన్న ఉద్యోగాల కోసం పట్టణ ప్రాంతాలకు వలుసపెడుతున్నారు. దేశంలో ఉపాధి సృష్టి జరుగని పరిస్థితిలో, సన్నకారు రైతులను పట్టణాలకు వెళ్ళే పరిస్థితులు సృష్టించడమన్నది ఆర్థికంగా అర్థరహితమైన విషయం.

### భగవంతుడిపై భారం వేయాలి !(ఆధ్యాత్మికం)

**తిరుమల,మార్చి27(జై భీమ్ న్యూస్) :**

జీవితానుభవాలను ఉపయోగించి సాధకుడు ఆనందసాధన చేయవలసి ఉంటుంది. ఆధ్యాత్మిక సాధనలో గురుశిష్య సంబంధాలు మర్కట, మార్జాల కిశోర న్యాయాలుగా భాసిస్తాయంటారు పెద్దలు. కోతి పిల్ల తల్లిని అంటిపెట్టుకుని ఉండగా, పిల్లిపిల్ల తల్లి సంరక్షణలో జీవిస్తుంది. ఆధ్యాత్మిక సాధనలో శిష్యుడు, గురువును సంపూర్ణంగా నమ్మక ముందు మర్కట కిశోర న్యాయంగానూ, నమ్మిన తరవాత మార్జాల కిశోర న్యాయంగానూ అలరారుతాయి. అంటే, సంపూర్ణ శరణాగతి పొందిన భక్తుడి యోగక్షేమాలు భగవంతుడే చూసు కుంటాడు. కష్టాలు ముంచుకు వచ్చినా భగవంతుడిపై భారం వేసి తనకు కాదు అన్నట్లు జీవించగల కర్తవ్య పరాయణత్వం ఉంటే సుఖసంతోషాలకు లోటుండదు. సాధనలో ఆ మెట్టుదాకా ఎదిగిన తరవాత సాధకుడిని ఏ కష్టాలూ బాధించవు. మిగిలేది అంతటా ఆనందమే! మానవ జన్మ దేవదేవుని ప్రాప్తి కోసం నిర్దేశితమైంది. ఆ భగవత్ ప్రాప్తి కేవలం ఈ భూమిపైనే సాధ్యం. భక్తి ప్రపత్తి, ఆరాధన, ఆర్తి కలగలిపి సేవిస్తే భగవంతుడు మానవులకు ప్రాప్తిస్తాడని ఎందరో విశ్వసిస్తారు. ఆ ప్రాప్తిని అనుభవించి ఆ అనుభవాన్ని సర్వవ్యాప్తం చేయడమే శరణాగతి. అంతరనుభవంతో తాదాత్మ్యం చెందుతూ కీర్తన చేస్తే భగవంతుడు వశం అవుతాడు.

# ఆహారధాన్యాల దిగుమతులు



**దేశీయంగా రైతుకు సవాల్**

**న్యూఢిల్లీ,మార్చి27(జై భీమ్ న్యూస్):**

దేశంలో ఆహర ధాన్యాల దిగుమతులపై దృష్టి సారించాలి. అంతేగాకుండా సమీక్షించుకోవాలి. మనదేశంలో అన్నిరకాల ధాన్యం పండుతున్న దిగుమతులు చేసుకోవడం, ఇక్కడి రైతులకు భరోసా లేకుండా చేయడం సరికాదు. అలాగే ప్రజలకు కూడా సరసమైన ధరలకు ఆహారా ధాన్యలు దక్కడం లేదని గుర్తించాలి. రైతులను ప్రోత్సహించడం ద్వారా అన్నిరకాల పంటలు పండించే అవకాశం ఉన్న భూములను ఉపయోగించుకోవాలి. రైతులను ప్రోత్సహిస్తే అన్నిరకాలు పంటలు పండిస్తారు.అందుకు మన భూములు అనుకూలంగా ఉన్నాయి.గతంలో రికార్డు స్థాయిలో 97 మిలియన్ టన్నుల గోధుమ ఉత్పత్తి అయిన నేపథ్యంలో, కేవలం 8 లక్షల టన్నుల గోధుమలను ఉక్రెయిన్, రష్యా నుంచి జీరో డ్యూటీతో దిగుమతి చేయడం ఆర్థికంగా అర్థరహితం. రైతులు గిట్టుబాటు ధర లేక ఉల్లిపాయలను వీధుల్లో పారేసిన ఘటనలు ఇంకా మనం మర్చిపోలేదు. ఇదిలా ఉండగా, గతంలో పండుగల సమయంలో ప్రభుత్వం 3 లక్షల టన్నుల చక్కెరను 25 శాతం డ్యూటీని తగ్గించి మరీ దిగుమతి చేసుకునేందుకు అనుమతించింది. పప్పు ధాన్యాలు దేశంలో విరగపండిన సమయంలో అది జరిగిందని నివేదిక వివరించింది. దీనితో ధరలు పడిపోయి, రైతులు అత్యంత చౌకగా తమ ఫలసాయాన్ని అమ్ముకోవలసి వచ్చింది.ఒక్క శనగ పప్పు మినహా మిగిలిన పప్పు ధాన్యాలు అన్నింటిపై రైతులకు లాభంలో మార్జిన్ 30 శాతం పడిపోయింది. ఇదే తరహా ధరలు ఇప్పటికీ కొనసాగుతున్నాయి. దేశంలో ఈసారి పండిన పెసర, కందిపప్పుకు కొనుగోలుదారులు లభ్యం కావడం లేదు. హోల్ సేల్ ధరలు పెరగకపోవడంతో పరిస్థితి ఆశాజనకంగా లేదు. భారత దేశం ఇప్పటికే లక్షల టన్నుల పప్పు ధాన్యాలను మొజాంబిక్ నుంచి దిగుమతి చేసుకునేందుకు ఒప్పందంపై సంతకాలు చేసింది. రష్యా, బ్రెజిల్, దక్షిణాఫ్రికా నుంచి పప్పు ధాన్యాలు, నూనె గింజలను దిగుమతి చేసుకునేందుకు సంప్రదింపులు జరుపుతోంది. అమెరికా వ్యవసాయ శాఖ భారత్ సోయాబీన్ దిగుమతులను పెంచుకోవాలని సూచించ డంతో, వంట నూనెల దిగుమతులపై పెంచిన సుంకాన్ని గణనీయంగా తగ్గించడమంటే, వ్యవసాయ ఔట్‌సోర్సింగ్ అనేది మినహాయింపుగా కాక విధానమైపోయింది. ఇది మన ఆహార స్వయం పోషకత్వానికే కాదు కోట్లాది సన్నకారు రైతుల జీవనోపాధికి ముప్పుగా పరిణమించింది. ఇలాంటి విధానాలను సమీక్షించుకోవాల్సిన సమయంఉంది. అప్పుడేరైతులకు మేలు జరుగుతుంది. ఆహారాన్ని దిగుమతి చేసుకోవడం అంటే నిరుద్యోగాన్ని దిగుమతి చేసుకోవడమే అన్న వాదనలో వాస్తవం గ్రహిచాలి. చౌకైన దిగుమతులను అనుమతించడమంటే, వ్యవసాయం నుంచి రైతులను బలవంతంగా బయిటకు పంపడమే. పంటలు దిగుబడులు సమయంలో దిగుమతులు వెల్లవలా వచ్చిపడటాన్ని ఎలా సమర్థించుకుంటారు. అందువల్ల ధాన్యం ఉత్పత్తి, దిగుమతులు, ఎగుమతులు తదితర అంవాలపై స్పష్టమైన వ్యయసాయ విధానం రూపొందించుకుటే తప్పమనం సంక్షోభం నుంచి బయటకురాలేం.

### ఓలా,ఊబెర్, ర్యాపిడోల గుత్తాధిపత్యం

**చెక్ పెట్టేందుకు రంగంలోకి కేంద్రం**

**త్వరలోనే దీశీయంగా క్యాబ్ సర్వీసులు**

**కేంద్రహోంమంత్రి అమిత్ షా వెల్లడి**

**న్యూఢిల్లీ,మార్చి27(జై భీమ్ న్యూస్):**

ప్రస్తుతం దేశంలో గుత్తాధిపత్యాన్ని చెలాయిస్తున్న ఓలా, ఉబెర్, ర్యాపిడో వంటి కంపెనీలకు చెక్ పెట్టేందుకు కేంద్రం సన్నద్ధం అవుతోంది. పబ్లిక్‌ట్రాన్స్ పోర్ట్ కేటగిరీలో సేవలను అందిస్తున్న ఈ కంపెనీలు ప్రయాణికుల జేబుకు చిల్లు పెడుతున్‌ఆయి. ఆన్‌లైన్ క్యాబ్ బుకింగ్ సేవల వ్యాపారంలో ఇవి గుత్తాధిపత్యాన్ని చెలాయిస్తున్న సంగతి తెలిసిందే. ఇవి ప్రజల నుంచి అధికంగా రేట్లు- వసూలు చేయటం నుంచి డ్రైవర్లకు తక్కువ చెల్లింపు వరకు అనేక ఆరోపణలను సైతం అందుకుంటు-న్న సంగతి తెలిసిందే. అయితే తాజగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా వీటి గుత్తాధిపత్యానికి బ్రేక్ వేసే అతిపెద్ద ప్రకటన గురించి పార్లమెంటుకు వెల్లడించారు. మోదీ సర్కార్ రానున్న కొద్ది నెలల్లో క్యాబ్ సేవలను ఓలా, ఉబెర్ తరహాలోనే స్టార్ట్ చేసేందుకు సన్నాహాలు చేస్తోందని వెల్లడించారు. ఇందుకోసం సహకార టాక్సీ ఎ÷-లాట్ ఫారమ్ అందుబాటు-లోకి తీసుకొస్తున్నట్లు- ప్రకటించారు. ప్రజలు తమ టూవీలర్స్, త్రీవీలర్స్, ఆటోలు, కార్లను ఇందులో నమోదు చేసుకోవటం ద్వారా ప్రయోజనం పొందవచ్చని పార్లమెంటు-లో ప్రకటించారు. ఈ సహకార టాక్సీ ఎ÷-లాట్ ఫారమ్ నుంచి వచ్చే లాభాలు నేరుగా రిజిస్టర్ చేసుకున్న డ్రైవర్లకు వెళతాయని ఆయన అన్నారు. ఈ ప్రకటన ప్రైవేటు- సర్వీస్ ప్రొవైడ్లంల్గ÷న ఓలా, ఉబెర్, ర్యాపిడోలకు నిద్రలేకుండా చేస్తోంది. ఇప్పటికే ఓఎన్డీసీ వంటి ఓపెన్ ఫ్లాట్ ఫారమ్ ఆధారంగా బెంగళూరు, దిల్లీ, హైదరాబాద్, చెన్నై వంటి ప్రధాన మెట్రో నగరాల్లో వివిధ యాప్స్ సదరు దిగ్గజ కంపెనీల పోటీ- ఇస్తున్న సంగతి తెలిసిందే. ఇక ఇప్పుడు ప్రభుత్వ యాజమాన్యంలోని సంస్థ రంగంలోకి దిగితే పోటీ- మరింత పెరుగుతుందని తెలుస్తోంది. కానీ ప్రజలకు దీని వల్ల మెరుగైన సేవలు తక్కువ ధరలకు లభించే అవకాశం ఉందని కొందరు భావిస్తున్నారు. ఇదే క్రమంలో కేంద్రం త్వరలోనే అతిపెద్ద ఇన్సూరెన్స్ కంపెనీని కూడా సహకార సంఘాల ఆధారంగా స్టార్ట్ చేయాలనే ప్రణాళికలను రచిస్తోందని అమిత్ షా వెల్లడించటం ప్రైవేటు- బీమా కంపెనీలను కుదిపేస్తోంది. ఓలా ఉబెర్ వంటి పెద్ద కార్పొరేట్ల హవాను రెయిడ్ హెయిలింగ్ వ్యాపారంలో నివారించటానికి ప్రయత్నాలు దీనికి ముందు 2017లోనే దిల్లీలో స్టార్ట్ అయ్యాయి. ఇందులో భాగంగా దిల్లీలోని టాక్సీ డ్రైవర్లు ప్రత్యేకంగా సేవా క్యాబ్ పేరుతో ముందుకొచ్చారు. ఇదే తరహా చర్యలు కేరళ రాష్ట్రంలోనూ కనిపించాయి. అయితే ఇవి పెద్ద కార్పొరేట్లను ఎదుర్కొని నిలబటంలో సఫలం కాలేకపోయాయి. అయితే కేంద్ర హోం మంత్రి ప్రకటించిన కొత్త యాప్ వీటి ఆధిపత్యాన్ని తట్టు-కుని నిలబడుతుందా లేక మట్టికరుస్తుందా అనే అంశం వేచి చూడాల్సిన విషయం. అయితే బెంగళూరు కేంద్రంగా స్టార్ట్ అయిన ఓఎన్డీసీ ఫ్లాట్ ఫారమ్ నమ్మ యాత్రి మాత్రం కొచ్చి, కలకత్తా, మైసూరు, హైదరాబాద్ వంటి నగరాలకు విస్తరించి ముందుకు సాగుతోంది.

### కడప జడ్‌పి చైర్మన్‌గా రామగోవిందురెడ్డి

**ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు కలెక్టర్ ప్రకటన**

**వెంటనే ప్రమాణ స్వీకారం చేయించిన కలెక్టర్**

**కడప,మార్చి27(జై భీమ్ న్యూస్):**

కడప జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ గా బి.మఠం మండలానికి చెందిన జడ్పిటిసి ముత్యాల రామగోవిందు రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం జడ్పీ చైర్మన్ ఎన్నికకు జెడ్పీ హాలులో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఎన్నికల అధికారిగా కలెక్టర్ శ్రీధర్ వ్యవహరించారు. చైర్మన్ పదవికి ఒక్క నామినేషన్ మాత్రమే రావడంతో జడ్పీ చైర్మన్‌గా రామగోవిందరెడ్డిని ఎన్నికల అధికారి, కలెక్టర్ శ్రీధర్ ప్రకటించారు. ఏకగ్రీవంగా ఎన్నికై- చైర్మన్ కు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎంపీ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, రామచంద్రారెడ్డి, గోవింద్ రెడ్డి, ఎమ్మెల్యే అమర్నాథరెడ్డి, డాక్టర్ సుధా, మాజీ ఎమ్మెల్యే రవీంద్రారెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ బాలయ్య, జెడ్పి సీఈఓ ఓబులమ్మ, జడ్పిటిసిలు చైర్మన్ కు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. నాపై ఉంచిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తానని పేర్కొన్నారు. కలెక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ చైర్మన్ పదవికి నామినేషన్ ఒకటి మాత్రమే రావడంతో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించామన్నారు. చైర్మన్ అభ్యర్థిని ఇద్దరు జెడ్పిటిసిలు బయపు రెడ్డి, ప్రసాద్ ప్రతిపాదించారని తెలిపారు. చైర్మన్ పదవికి మరొక ప్రతిపాదన అందలేదని చెప్పారు. కోరం పూర్తిగా ఉందని పేర్కొన్నారు. వైయస్సార్ కడప ఉమ్మడి జిల్లా జడ్పీ చైర్మన్ గా రామ గోవిందు రెడ్డిని ఎన్ని-కై-నట్లు- ప్రకటించామని పేర్కొన్నారు. వేదిక పైకి ఆహ్వానించి ప్రమాణ స్వీకారం చేయించారు. ఎన్నికల్లో పాల్గొన్న ప్రజా ప్రతినిధులకు కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు. కడప డిఎస్పి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

### గ్రామీణ వైద్యుల వ్యాపార దృష్టి

**ప్రైవేట్ వైద్యుల తీరుతో ఆందోళన**

**నిజామాబాద్,మార్చి27(జై భీమ్ న్యూస్):**

ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు పొందకుండా గ్రామీణ ప్రాంతాల్లో వైద్యం చేస్తున్న ఆర్ఎంపిలు ప్రజల ప్రాణాలదీమదకు తెస్తున్నారు.ప్రాథమిక చికిత్సల వరకు వారు బాగానే పనిచేస్తున్నారు. సకాలంలో వైద్యం అందించి ప్రాణాలు కాపాడుతున్నారు. అయితే కాసుల కక్కుర్తితో వచ్చీరాని వైద్యం చేయడం, సమీప ఆస్పత్రుకలు బ్రోకర్లుగా మారి పేదలను వంచిస్తున్నారు. ఇలా తమకు తోచిన విధంగా ప్రైవేట్ డాక్టర్లు దందాలకు తెరలేపారు. వేలాది రూపాయలు వైద్యం పేరిట దోచుకుంటూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. మరోవైపు ప్రైవేట్ ఆస్పత్రుల దోపిడీపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం చెబుతోంది. ఈ దశలో జిల్లాల్లో కూడా ఆస్పత్రుల తీరుపై విమర్శలు వస్తున్నాయి. అక్రమంగా నిర్వహిస్తున్న క్లినిక్‌లపై జిల్లా వైద్యాధికారులు గతంలో ఓమారు మెరుపుదాడులు చేశారు. పలువురు ఆర్ఎంపీలు దవాఖానలు ఏర్పాటు చేసి వైద్యం చేస్తుండడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయా క్లినిక్‌లను మూసి వేయాలని ఆదేశాలు జారీ చేశారు. కొందరు ఆర్ఎంపీలు ప్రభుత్వ అనుమతులు పొందకుండానే వైద్యశాలలు నిర్వహిస్తున్నారు. చిన్నపాటి అనారోగ్యానికి గురై వారి వద్దకు వెళ్తే రోగులను భయాందో ళనకు గురి చేస్తున్నారు. అవసరం లేకున్నా పలు టెస్టులు చేయిస్తున్నారు. మందులు అంటగడుతున్నారు. అర్హత లేకున్నా వైద్యం చేస్తున్నావని అధికారులు పలుచోట్ల గుర్తించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న వైద్యశాలలు, ఆర్ఎంపీలపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

### ముగిసిన రెండ్రోజుల కలెక్టర్ల సదస్సు

**క్షేత్రస్థాయిలో సమస్యల పరిష్కార బాధ్యత**

**అమరావతి,మార్చి27(జై భీమ్ న్యూస్):**

రెండ్రోజుల కెలక్టర్ల సదస్సులో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. వేసవి మంచినీటి ఎద్దడి సహా అనేక నిర్ణయాలు తీసుకున్నారు. కలెక్టర్లు ప్రధానంగా క్షేత్రస్థాయికి వెళ్లి సమస్యలను గుర్తించి పరిష్కరించాలని సిఎం చంద్రబాబు సూచించారు. విధానపర నిర్ణయాలను పక్కన పెట్టి సాధారణ సమస్యల విషయంలో తోణ చర్యలకు ఉపక్రమించాలని వారికి దిశానిర్దేశం చేశారు. అదే సమయంలో ఆదాయం పెంచే విషయాలపైనా వారికి లక్ష్యాలను ఇధించారు. ఖజానాను నింపే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కలెక్టర్లపైన పెడుతోంది. కలెక్టర్ల సదస్సు రెండోరోజైన బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ అంశంపైనే ప్రధానంగా దిశా నిర్దేశం చేశారు. కలెక్టర్లు కూడా తమ జిల్లాల్లో ఆదాయ సముపార్జనకు ఉన్న అవకాశాలను, తీసుకునే చర్యలను వివరించారు. మొండి బకాయిల వసూళ్లలో అవసరమైతే కలెక్టర్లు సంబంధిత శాఖలకు సహకరించాలని, ఈ విషయంలో కఠింసగా వ్యవహరించాలని సిఎం సూచించినట్లు తెలిపింది. గనులకు అనుమతులు, నిబంధనలను అతిక్రమించి తవ్వకాలు జరుపుతుండడం, ఇసుక తవ్వకాల్లో డీసిల్టేషన్ విధానం వంటి వాటిని కూడా సక్రమంగా అమలు చేసి ఆదాయానికి గండి పడకుండా చూడాలని భావిస్తున్నారు. ఆదాయానికి ఏఐ జిల్లాల్లో ఆదాయం తగ్గకుండా చూసేందుకు ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్సు వినియోగించుకునే అంశం కూడా చర్చకు వచ్చింది. ఎక్కడ నుంచి ఎంత ఆదాయం రావాల్సి ఉంటుంది, ఎంత వస్తోందన్నది కూడా ఏఐ సహకారంతో గుర్తించవచ్చునని, అందుకే ఈ విధానంపైనా దృష్టి సారించాలని దిశానిర్దేశర చేసినట్లు- తెలిసింది. అదే విధంగా వృత్తి పన్నును పెంచాలన్న ప్రతిపాదనల నేపథ్యంలో జిల్లాలలో కూడా దీనిపై దృష్టి సారించాలని చెప్పినట్లు సమాచారం. ఆస్తి పన్ను వసూళ్లను కూడా సీరియస్ గా తీసుకోవాలని, అవసరమైతే చర్యలకు ఉపక్రమిం చాలని కూడా కలెక్టర్లకు సిఎం సూచించినట్లు తెలిసింది. వ్యాపార, వాణిజ్య సంస్థలు, వ్యక్తుల నుంచి జిఎస్టి బకాయిలు పెరుగుతున్నాయని, వాటిని పూర్తిగా వసూలు చేసేందుకు కూడా సహకరించాలని కోరారు. జిల్లాలో పలు హోటళు రెస్టారెంట్లు రిజిస్ట్రేషన్ కూడా చేసుకోకుండా నడుస్తున్నాయని, వాటిని తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకునేలా చూడాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. ఏడాదిలోగా ఈ దిశలో చర్యలు తీసుకుంటామని పలువురు కలెక్టర్లు హామీ ఇచ్చారు. గనులకు సంబంధించి కూడా దృష్టి పెట్టాలని నిర్ణయించారు.

# విద్యా విజ్ఞానం ఆధ్యాత్మిక ఆలోచనలు పెంపొందిద్దాం

## విద్యార్థులకు సజ్జాదా నషీన్ సలాహుద్దీన్ బాబా పిలుపు

**సత్యసాయి జిల్లా జై భీమ్ న్యూస్ :**

పెనుగొండ ఆధ్యాత్మిక చరిత్రాత్మక పట్టణంలో హాజరత్ బాబా ఫక్రుద్దీన్ ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో పెనుగొండ దర్గా పీఠాధిపతి సజ్జాదా నషీన్ సలాహుద్దీన్ బాబా ఆధ్వర్యంలో పెనుగొండ పూర్వ పీఠాధిపతులు హజ్రత్ తాజ్ బాబా అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. హజ్రత్ అలీ రజి అల్లాహు వారి జీవితం పై వ్యాసరచన పోటీ హజ్రత్ బాబా ఫక్రుద్దీన్ రహమతుల్లా అలైహి వారి జన్మదినాన్ని పురస్కరించుకొని ఈ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా అఖిలభారతషహీద్ టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షుడు ఉమర్ ఫారూఖ్ ఖాన్ పాల్గొని ప్రసంగిస్తూ విద్యార్థులకు తల్లి తండ్రులు విద్యార్జన చేయిస్తూ వారి నడవడికలపై దృష్టి పెట్టాలని సెల్ఫోన్ వ్యసనం నుండి వారికి దూరంగా ఉంచాలని రాత్రిళ్ళు పిల్లలను ప్రత్యేకంగా ఉంచకుండా కుటుంబం కనుసన్నల్లో ఉంచాలని తల్లిదండ్రుల ఆశలను ఆకాంక్షలను పిల్లలు నెరవేర్చాలని అన్నారు. రాబోవు కాలంలో పెనుగొండ పీఠాధిపతుల ఆధ్వర్యంలో మరిన్ని విద్యాసంస్థలు రావాలని ఆకాంక్షిస్తూ ఉన్నానని అన్నారు. పది క్విజ్ పోటీలలో ముస్లిం పిల్లలే కాకుండా ముస్లిమేతర పిల్లలు కూడా పాల్గొని బహుమతులు అందుకున్నారు. ఎంఈఓ ఖాదర్ బాషా మరియు విద్యనికేతన్ ప్రిన్సిపాల్ రాజు కూడా ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు. ఇందులో ప్రత్యేకంగా ఎంఈఓ ఖాదర్ బాషా మాట్లాడుతూ ఇక్కడి పరిస్థితులు నన్ను చాలా ఆకట్టుకున్నాయని



మరియు నేను ఇక్కడ ఒక విద్యార్థికి విద్యకు ఖర్చుస్పాన్సర్ చేయాలనుకుంటున్నాను, అని వాగ్దానం చేశారు దీనితో పాటు, విద్యానికేతన్ ప్రిన్సిపాల్ తల్లిదండ్రులకు చాలా సలహాలు ఇచ్చారు. మరియు పాఠశాల ప్రిన్సిపాల్ అధ్యక్షుడు, సజ్జాదా నశీన్ హజ్రత్ ఖ్వాజా సయ్యద్ షా బాబా నజర్ హుస్సేని సుహ్రావర్ది సాహిబ్ తల్లిదండ్రులు మరియు పాఠశాల పిల్లలు పాఠశాలలో కొన్ని మార్పులు కోరుకుంటే, వారి పేరు రాయకుండానే ఒక వినతి రాయవచ్చని మరియు ముఖ్యంగా సయ్యద్ అబ్దుల్లా హుస్సేని సాహిబ్ దేశ శ్రేయస్సు కోసం ఒక పాఠశాలను ప్రారంభించాలని ప్రతిపాదించారు, దీనిలో ముస్లిం పిల్లలకు ప్రాపంచిక విద్యతో పాటు ఖురాన్ మరియు హదీసుల జ్ఞానాన్ని బోధించాలి మరియు ముస్లిమేతర పిల్లలకు, గీత వంటి వారి ఆధ్యాత్మిక పుస్తకాలను పాఠశాల విద్యతో పాటు బోధించాలి మరియు క్రైస్తవ పిల్లలకు, వారి మతపరమైన పుస్తకం బైబిల్ కూడా బోధించాలి. పాఠశాల విద్యతో పాటు వారి మతపరమైన పుస్తకాలను బోధించడానికి ఆయన ఇలా అన్నారు ఎందుకంటే ప్రతి మతం తన దేశానికి మానవత్వం యొక్క సందేశాన్ని బోధిస్తుంది మరియు నేడు ప్రతి వ్యక్తి స్వంత మతపరమైన పుస్తకాలకు దూరంగా ఉండి మానవత్వానికి దూరంగా ఉండి భారతదేశంలో, ముఖ్యంగా కొత్త తరానికి దేశ సుస్థిరతకు జాతీయ సమైక్యత కు దేశ అభివృద్ధి కి శాంతి సౌభ్రాతృత్వాలకు చాలా అవసరం.అని అన్నారు. వ్యాసరచన ఇతర పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు అతిథుల చేతుల మీదపతకాలు మెడల్స్ బహుమానాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో హాఫీజ్ అబ్దుల్లా అహ్మదీ దాదువిద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఒంటిమామిడిపల్లి పాఠశాలకు మూడు పాఠశాలల విద్యార్థులు

**ఐనవోలు: (జై భీమ్ న్యూస్)**

పీఎం శ్రీ ఒంటిమామిడి పల్లి ఉన్నత పాఠశాలలో జరుగుతున్న వివిధ రకాల కృత్యాధార బోధనా విధానాలు,సమ్మిళత విద్యా బోధన, సమాజ భాగస్వామ్యం తో అభివృద్ధి పదం లో నడుస్తున్న అనుసరణీయ విధానాలు మండలం లోని అన్ని పాఠశాలల్లో అమలు చేయాలని జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి శ్రీ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. (ట్విన్నింగ్ ఆఫ్ స్కూల్స్)పాఠశాలల జంటీకరణ కార్యక్రమంలో భాగంగా ఒంటిమామిడి పల్లి ఉన్నత పాఠశాలకు ముఖ్య అతిథిగా హాజరైన అకాడమిక్ మానిటరింగ్ అధికారి శ్రీనివాస్ పలు పాఠశాల ల ఉపాధ్యాయులకు మరియు విద్యార్థులకు ఈ కార్యక్రమం ద్వారా ఎలాంటి పరిజ్ఞానాన్ని సంపాదించుకోవచ్చో వివరించారు.2023-24 తొలి దశ పిఎం శ్రీ పాఠశాలల్లో ఎంపికైన నాటి నుండి నేటి వరకు పాఠశాలకు పూర్వ ప్రాథమిక విద్యార్థులకు ఆట వస్తువులు, కృత్యాలు, బోధనాభ్యాసన సామాగ్రి, గణిత సర్కిల్, సైన్స్ సర్కిల్, యూత్ క్లబ్, ఎకో క్లబ్, బాలికలకు స్వయం రక్షణ కార్యక్రమంలో భాగంగా కరాటే శిక్షణ, సైన్స్ ల్యాబ్, ఆట వస్తువులు, చెత్త బుట్టలు, 10 కంప్యూటర్లు, ప్రింటర్, గ్రంథాలయం, కిచెన్ గార్డెన్ తదితర సౌకర్యాల కల్పనలో భాగంగా ప్రభుత్వం దాదాపు పదిలక్షల రూపాయల నిధులను మంజూరు చేసింది.ఈ నిధుల ద్వారా ఇప్పటికే 300 మంది విద్యార్థులను నాగార్జున సాగర్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రానికి సందర్శించి, క్షేత్ర పర్యటనలో భాగంగా జిల్లా సైన్స్ సెంటర్, భద్రకాళి బండ్, వనవిజ్ఞాన్ సందర్శించి, నిట్ వరంగల్ లో అన్ని రకాల ల్యాబ్ లు, క్లాస్ రూమ్ లు మరియు లైబ్రరీ తో పాటు సీనియర్ ప్రొఫెసర్ల తో భవిష్యత్తు నిర్మాణం లో కీలక సమయం ఈ పాఠశాల విద్యా అని అవగాహన కల్పించారు.పీఎం శ్రీ ఒంటి మామిడి పల్లి పాఠశాలలో జరుగుతున్న ఇంతటి అభివృద్ధి పనులను వివిధ పాఠశాలల ఉపాధ్యాయులకు మరియు విద్యార్థులకు ప్రత్యేకంగా ఒకరోజు చూపించాలన్న జిల్లా అధికారుల ఆజ్ఞ మేరకు ఈ రోజు పాఠశాలకు ఐనవోలు మండలంలోని గర్మిళ్లపల్లి,ముల్కలగూడెం, పెరుమాండ్లగూడెం ప్రాథమికోన్నత పాఠశాలలకు చెందిన 120 మంది విద్యార్థులు 15 మంది ఉపాధ్యాయులు ఉదయమే ఒంటిమామిడిపల్లి కి చేరుకొని పాఠశాల ఆవరణలో గల వివిధ రకాల ఆట వస్తువులతో ఆడుతూ పాడుతూ సందడి చేశారు, ఉపాధ్యుల ఆధ్వర్యంలో సైన్స్ ల్యాబ్, లైబ్రరీ, కంప్యూటర్ ల్యాబ్, ప్లే ఏరియా తదితర వసతులు అన్ని సందర్శించి సైన్స్ పట్ల, గణితం పట్ల, కంప్యూటర్ పట్ల అవగాహన పొందారు.ఈ కార్యక్రమంలో అతిథిగా పాల్గొన్న మండల విద్యాశాఖ అధికారి శ్రీ పులి ఆనందం మాట్లాడుతూ: విద్యార్థులకు నాణ్యమైన విద్య తో పాటు, ప్రభుత్వం ఎన్నో రకాల సౌకర్యాలు కల్పిస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకొని మంచి భవిష్యత్తు కు బాటలు వేసుకోవాలని సూచించారు. ఒంటిమామిడి పల్లి పాఠశాల లో జరుగుతున్న విద్యా అభివృద్ధి కార్యక్రమాలు ఆదర్శనీయం అనుసరణీయం అందుకే మూడు పాఠశాలల విద్యార్థులకు ఈ రోజు మన పాఠశాలను సందర్శించే అవకాశం కల్పించడం సంతోషంగా ఉందన్నారు.అందరూ విద్యార్థులకు చక్కటి అవకాశం కల్పించారని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు ప్రశంసించారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంద సదానందం, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సకినాబీ, పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ పెండ్లి నవీన్ వైస్ చైర్మన్ గోనె రాజు,సభ్యులు తాటికాయల ఆనందం,మొహమ్మద్ ఇబ్రహీం,కరుణాకర్,రాజు అడ్వైజర్ శ్రీ మొహమ్మద్ రఫీ పాఠశాల ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.




# ప్లాస్టిక్ వాడొద్దు... పర్యావరణాన్ని నష్టపరచొద్దు

**సీఎం చేత "ప్లాస్టిక్ వినియోగం - ప్రమాద ఘంటికలు" పుస్తక ఆవిష్కరణ**


**పర్యావరణ పరిరక్షణకు సే నో టూ ప్లాస్టిక్: మంత్రి సురేఖ**

**మండలి చైర్మన్, స్పీకర్, సీఎం, డిప్యూటీ సీఎంలకు స్టీల్ టిఫిన్ బాక్సు అందజేత**

**హైదరాబాద్: (జై భీమ్ న్యూస్)**

తెలంగాణలో ఎవరూ ప్లాస్టిక్ వాడొద్దని... పర్యావరణాన్ని నష్టపరచొద్దని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు. గురువారం శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చేతుల మీదుగా ప్లాస్టిక్ వినియోగం ప్రమాద ఘంటికలు పుస్తకాన్ని ఆవిష్కరించారు. మంత్రి కొండా సురేఖ పర్యావరణ పరిరక్షణకు సే నో టూ ప్లాస్టిక్ నినాదాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్ళాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ శాసనసభ సభ్యులు, శాసనమండలి సభ్యులకు జూట్ బ్యాగు, పుస్తకం, కాపర్ బాటిల్, స్టీల్ టిఫిన్ బాక్సు, బట్ట సంచులను మంత్రి కొండా సురేఖ అందజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖతో పాటు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు(పీసీబీ) మెంబర్ సెక్రటరీ గుగులోత్ రవి ఉన్నారు.

ఈ సందర్భంగా సురేఖ మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం 5,00,000,00,00,000 (5 లక్షల కోట్లు) కంటే ఎక్కువ ప్లాస్టిక్ సంచులు వాడి పారేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి నిమిషం 10,00,000 (10 లక్షలు) వాటర్ బాటిళ్లు కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. ఇప్పటివరకు ప్రపంచవ్యాప్తంగా ఉత్పత్తయిన మొత్తం ప్లాస్టిక్ వ్యర్థాలు 630 కోట్ల టన్నులు అని వివరించారు. వీటిలో 79% ప్లాస్టిక్ వ్యర్థాలను సముద్రాలు, నీటి వనరులలో పారేస్తున్నారన్నారు. మిగిలిన 12% ప్లాస్టిక్ వ్యర్థాలు భూమిపై వదిలేస్తున్నారని చెప్పారు. 9% మాత్రమే రీసైకిల్ చేయబడుతున్నాయన్నారు. ఈ ప్లాస్టిక్ వ్యర్థాలు... మన కాల్వలు, సరస్సులు, నదీ ప్రవాహాలను అడ్డుకుంటున్నాయన్నారు. మొక్కలు, వృక్షాలు, జంతు జలాన్ని పర్యావరణాన్ని నాశనం చేస్తున్నాయన్నారు. ప్లాస్టిక్ వ్యర్థాలను కాల్చడం వల్ల కాన్సర్ కారక విషపూరిత వాయులు వెలువడుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. మైక్రో ప్లాస్టిక్ లు జంతువులు, మానవ శరీరాల్లోకి చొరబడతాయని, అందుచేత, ఎస్యూపీ వద్దు... సే నో టూ ఎస్యూపీ నినాదంతో ముందుకు వెళ్ళాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ నిత్య జీవితంలో ఎస్యూపీ వినియోగం



పూర్తిగా నివారించి బయో డిగ్రెడబుల్ వస్తువులను వాడాలని కోరారు. ప్లాస్టిక్ కవర్లు... నాన్ ఓవెన్ క్యారీ బ్యాగులు లాంటివి నివారించి జూట్, బట్ట సంచులను వాడాలని సూచించారు. జూట్ బ్యాగ్, బట్ట సంచులు..., అలాగే ప్లాస్టిక్ బ్లాటిల్స్ వినియోగాన్ని నివారించి దానికి బదులుగా గ్లాస్ బాటిల్స్, స్టీల్ బాటిల్స్ ఉపయోగించాలని వీరందరి సురేఖ కాపర్ బాటిల్ నేతలందరికీ అందజేశారు.ప్లాస్టిక్ బాక్సులలో ఆహారాన్ని వినియోగించొద్దని తెలియజేస్తూ స్టీల్ టిఫిన్ బాక్సును అందజేశారు.

## దళిత సంఘాల నాయకులు డబ్బుకు అమ్ముడుపోవద్దు : ఆదూర్ దేవరాజ్





**బెంగళూరు జై భీమ్ న్యూస్ :**

దళిత సంఘాల నాయకులు ఎప్పుడూ డబ్బుకు అమ్ముడుపోవద్దని ప్రజా విమోచన చలువాలి సమతవదా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఆర్గనైజర్ ఆదూర్ దేవరాజ్ అన్నారు. మహాదేవపుర నియోజకవర్గంలోని బిదరహళ్లి సమీపంలోని ఓ ప్రైవేట్ హోటల్ లో ఆదుర్ దేవరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా విమోచన ఉద్యమ సమీకరణ కార్యక్రమంలో వందలాది కార్యకర్తలతో ఆయన మాట్లాడారు. అన్యాయానికి వ్యతిరేకంగా న్యాయం కోసం పోరాడే దళిత సంఘటనలు డబ్బు కోసం నీచమైన పనులు చేస్తూ అంబేద్కర్ పేరును చెడగొట్టడం మానుకోవాలని అన్నారు. ప్రజా విమోచన చలువాలి సమతవదా సంఘాన్ని బెంగళూరు నగరం, గ్రామీణ ప్రాంతాలకు విస్తరింపజేసి సంఘటితం చేసి పేద, బడుగు, పీడిత వర్గాల పోరాటానికి పెద్దఎత్తున కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు యదువనహళ్లి కృష్ణప్ప, ఎంఎం మల్లికార్జున స్వామి, మద్దురప్ప భవానీ ప్రసాద్, సురేంద్ర, మహిళా నాయకులు నాగరత్న, దేవనహళ్లి మమత లోకేష్, బెంగళూరు పూర్వ తాలూకు అధ్యక్షుడు మందూరు మునియప్ప, హెబ్బాల మునిరాజు, ఆదూరు చంద్రశేఖర్, వెంకటేష్, న్యాయవాది విశ్వనాథపుర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమకొండ రెడ్ క్రాస్ సేవలు అభినందనీయం

**జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

రెడ్ క్రాస్ సొసైటీ పాలకవర్గ సమావేశం గురువారం రెడ్ క్రాస్ భవనంలో జిల్లా కలెక్టర్, రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు పి. ప్రావీణ్య సొసైటీ చైర్మన్ డాక్టర్ విజయ్ చందర్ రెడ్డితో కలిసి నిర్వహించారు. ప్రారంభ కార్యక్రమంలో కలెక్టర్ ని రెడ్ క్రాస్ పాలకవర్గ సభ్యులు పూల మొక్క అందించి సత్కరించారు. అనంతరం కలెక్టర్ రెడ్ క్రాస్ ఆవరణలో నిర్మాణంలో ఉన్న అదనపు భవనాన్ని పరిశీలించి, రెడ్ క్రాస్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన పాలకవర్గ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ ఆదాయం, వ్యయాలను సమీక్షించి, పాలకవర్గ సభ్యులతో చర్చించారు. ఈ సందర్భంలో కలెక్టర్ మాట్లాడుతూ రక్తదాన కార్యక్రమమే కాకుండా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న రెడ్ క్రాస్ పాలకవర్గం అభినందనీయమైన సేవలు అందిస్తున్నదని ప్రశంసించారు. రెడ్ క్రాస్ అభివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తానని తెలిపారు. అనంతరం రెడ్ క్రాస్ పాలకవర్గం కలెక్టర్ ని శాలువా, షీల్డ్ తో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సభ్యులు పెద్ది వెంకట నారాయణ గౌడ్ (వైస్ చైర్మన్), బొమ్మినేని పాపిరెడ్డి (కోశాధికారి), ఈ.వి. శ్రీనివాస్ రావు (రాష్ట్ర పాలకవర్గ సభ్యులు), పుల్లూరు వేణు గోపాల్, డా. ఎం. శేషుమాధవ్, పొట్లపల్లి శ్రీనివాస్ రావు, డా. కె. సుధాకర్ రెడ్డి, డా. హెచ్. సంధ్యారాణి, చెన్నమనేని జయశ్రీ, బిళ్ళ రమణ రెడ్డి, బాశెట్టి హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కడప గెలుపుతో సంబరాలు వద్దు

**కడప,మార్చి27(జై భీమ్ న్యూస్):**

కడప జిల్లా పరిషత్ చైర్మన్ పదవిని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కై-వసం చేసుకుంది.. దీనిపై స్పందించిన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి.. హాట్ కామెంట్స్ చేశారు.. గత వైసీపీ ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి లాగా ఎన్నికలు జరగకుండా రౌడీయిజం, పోలీస్ ఇజంతో ప్రవర్తించలేదన్నారు. మా ప్రభుత్వం ఏర్పడి 9 నెలలు అయింది.. మేం ఎక్కడ కూడా ఏ మున్సిపల్ చైర్మన్, జడ్పీ చైర్మన్, ఎంపీపీని దించేందుకు మా నాయకత్వం కానీ, మేము కానీ ముందుకు రాలేదన్నారు.. ఉమ్మడి కడప జిల్లాలో జడ్పీ చైర్మన్ దక్కించుకున్నామంటూ వైసీపీ వారు కేకులు కోసుకోవడం, దండలు వేసుకోవడం వంటివి చేస్తూ హడావిడి చేస్తున్నారు.. ఉమ్మడి కడప జిల్లాలోని 50 జడ్పీటీసీలు రాజీనామాలు చేసి ఈరోజు ఎన్నికలకు వస్తే ఎవరు గెలుస్తారో తెలుస్తుందంటూ.. వైసీపీ నేతలకు సవాల్ విసిరారు.. వైసీపీ వాళ్లు వాళ్ల కుర్చీల కోసం వాళ్లే కొట్లాడుకొని తెలుగుదేశంపై మేం యుద్ధం చేసి జడ్పీ చైర్మన్ ను కైవసం చేసుకున్నామంటూ చెప్పుకోవడం విడ్డూరంగా ఉందంటూ ఎద్దేవా చేశారు. రాబోయే ఒకటిన్నర సంవత్సరంలో స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నాయి... త్వరలో అన్ని స్థానాల్లో కూటమి ప్రభుత్వం పోటీ చేస్తుంది.. గెలుస్తోందని ధీమా వ్యక్తం చేశారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# ఎన్నికల నిర్వహణలో లా అండ్ ఆర్డర్ చర్యల పై సమావేశం ఏర్పాటు




**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ సత్య శారద, డీసీపీ అంకిత్ కుమార్ సక్వార్ లలో కలిసి ఎన్నికల నిర్వహణలో లా అండ్ ఆర్డర్ పై తీసుకోవలసిన చర్యల పైన సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల నిర్వహణలో శాంతి భద్రతల నిర్వహణలో పోలీసులు తీసుకోవలసిన జాగ్రత్తలు చర్యల పై డీసీపీ అభిప్రాయాలు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదరపు కలెక్టర్ జి సంధ్యారాణి, డియర్వో విజయ లక్ష్మి, ఆర్డిఓ నర్సంపేట ఉమారాణి, వరంగల్ తహసిల్దార్ ఇక్బాల్ వర్ధన్నపేట తహసిల్దార్ విజయ్ సాగర్, నర్సంపేట తహసిల్దార్ రాజేష్, ఎలక్షన్ డి టి రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించిన మడికొండ ఇన్స్పెక్టర్ పుల్యాల కిషన్




**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

వరంగల్ పోలీస్ కమిషనర్ మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లకు గురువారం మడికొండ ఇన్స్పెక్టర్ పుల్యాల కిషన్ పోలీస్ స్టేషన్లో కౌన్సెలింగ్ నిర్వహించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు లేదా ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా ఎవరైనా ప్రవర్తిస్తే వారిపై పీడి యాక్ట్ కింద కేసు నమోదు చేశారు. ఎవరిపైన అయినా ఫిర్యాదులు వస్తే ఉపేక్షించేది లేదని మడికొండ పుల్యాల కిషన్ ఇన్స్పెక్టర్ రౌడీషీటర్ హెచ్చరించారు.

# సీఎం రేవంత్‌రెడ్డికి లేఖ రాసిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హెచ్‌సీయూసీ భూముల వేలాన్ని విరమించుకోవాలని సూచన**

**హైదరాబాద్,మార్చి27(జై భీమ్ న్యూస్):**

హెచ్‌సీయూ వద్ద ప్రభుత్వానికి దక్కిన 400 ఎకరాల భూమిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లేఖ రాశారు. ఈ భూములను వేలం వేయొద్దని సూచించారు. హెచ్‌సీయూలో 400 ఎకరాల భూముల వేలాన్ని విరమించుకోవాలని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి కోరారు. గతంలో ప్రభుత్వ భూముల విక్రయాన్ని రేవంత్ రెడ్డి వ్యతిరేకించారని కిషన్ రెడ్డి గుర్తు చేశారు. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమి ప్రభుత్వం భూమి అని దీనికి హెచ్‌సీయూకి సంబంధం లేదని మంత్రి శ్రీధర్‌బాబు అసెంబ్లీలో ప్రకటించారు. ఈ భూమిలో ఎలాంటి బఫెలో లేక్ , పికాక్ లేక్ లాంటివి లేవని స్పష్టం చేశారు. రాతి నిర్మాణాలు, పుట్టగొడుగు ఆకారపు అపురూపమైన రాయిని గ్రీన్ జోన్‌గా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా బడ్జెట్ డిస్కషన్ సందర్భంగా ఈ గచ్చిబౌలిలో వివాదాస్పద భూమిపై మాట్లాడారు. అక్కడ ఐటీ, ఇతర పరిశ్రమలు వచ్చేలా చేస్తున్నామని తెలిపారు. అక్కడ రిజర్వ్? ఫారెస్ట్ లేదని జింకలు, పులులు, సింహాలు లేవని తెలిపారు. కానీ అక్కడ కొన్ని గుంట నక్కలు చేరి ఇలా ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. దానిని డెవలప్‌మెంట్‌కు వాడుకుంటే తప్పేంటని ప్రశ్నించారు. గుట్టుగా ఎవరికీ కట్టబెట్టలేదని ఓపెన్ ఆక్షన్ ద్వారా అంతర్జాతీయ పెట్టుబడులు వచ్చేలా చేస్తున్నామని వివరించారు. యూనివర్సిటీ పిల్లలను రెచ్చగొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అభివృద్ధికి సంబంధించి విషయాల్లో భూసేకరణ చేస్తే అడ్డంకులు సృష్టించొద్దని సూచించారు.

# రాష్ట్రంలో లోపించిన శాంతిభద్రతలు

హైదరాబాద్,మార్చి27(జై భీమ్ న్యూస్): రాష్ట్రంలో శాంతిభద్రతలు లోపించాయని, ఎప్పుడు ఎక్కడ ఏదోఒకటి జరుగుతుందని వీటిని అదుపు చేయడంలో కాంగ్రెస్ సర్కార్ విఫలం చెందిందని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి విమర్శించారు. అసెంబ్లీలో రేవంత్ రెడ్డి న్యాయవ్యవస్థను అవమానించేలా మాట్లాడారని మండిపడ్డారు. శాసనసభ ఆవరణలోని మీడియా పాయింట్ వద్ద పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడారు. తనపై కోపం ఉంటే తన నియోజకవర్గ రైతులను వేధించొద్దన్నాని సూచించారు. కేసీఆర్ పాలనతో ప్రతి ఎకరాకు నీరు అందిందని చెప్పారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కంపెనీని బ్యాన్ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో చిన్నచిన్న కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తలేరని వెల్లడించారు. తన ఇంటిపైన దాడి చేసిన వారిపై ఇప్పటికీ చర్యలు తీసుకోలేదన్నారు. ఏడు నెలలైనా ఒక్కరి మీద కూడా యాక్షన్ తీసుకోకపోవడం బాధాకరమన్నారు. నిర్లక్ష్యం వహించిన పోలీసు ఉన్నతాధికారులను సస్పెండ్ చేయాలని కోరారు. హత్యాయత్నం కేసు నమోదు చేసినా ఇంత వరకు అరెస్టు చేయలేదని పేర్కొన్నారు.

# రాష్ట్రంలోని అన్ని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేస్తాం

**వచ్చే డిసెంబర్ నాటికి దేవాదుల ప్రాజెక్టు పనులన్ని పూర్తి**
**రాష్ట్ర సాగునీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

గత పదేళ్ల నుంచి రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న అన్ని ప్రాజెక్టులను పూర్తి చేస్తామని రాష్ట్ర సాగునీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా హసన్పర్తి మండలం దేవన్నపేట శివారులోని దేవాదుల పంపింగ్ స్టేషన్ పేజ్ -3 ప్యాకేజ్ 3 లో భాగంగా ఏర్పాటుచేసిన నూతన మోటార్ల ద్వారా నీటి విడుదల కార్యక్రమాన్ని రాష్ట్ర సాగునీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లాకు చెందిన పలువురు ఎమ్మెల్యేలతో కలిసి పరిశీలించారు. హెలికాప్టర్ ద్వారా హైదరాబాద్ నుండి నేరుగా దేవన్నపేట టోల్ గేట్ సమీపంలో ఏర్పాటు చేసిన హెలిపాడ్ వద్దకు రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్టేషన్ ఘన్ పూర్, వర్ధన్నపేట, పాలకుర్తి ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, కేఆర్ నాగరాజు, యశస్విని రెడ్డి చేరుకోగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, సాగునీటి పారుదల శాఖ అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. హెలిప్యాడ్ నుంచి దేవన్నపేట శివారులోని దేవాదుల పంపింగ్ స్టేషన్ కు మంత్రులు చేరుకొని సొరంగం తో పాటు మోటార్ యూనిట్లను మంత్రులు పరిశీలించారు. దేవాదుల నీటి పంపింగ్ ను స్విచ్ ఆన్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. అక్కడే ఉన్న సాగునీటిపారుదల శాఖ అధికారులు, ఆస్ట్రియాకు చెందిన ఇంజనీర్ల బృందంతో మంత్రులు సమావేశమై నీటి పంపింగ్ సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అక్కడి నుండి ధర్మసాగర్ రిజర్వాయర్ కు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, కే ఆర్. నాగరాజు , యశస్విని రెడ్డిలతో చేరుకున్నారు. దేవాదుల పైపు ద్వారా రిజర్వాయర్ లోకి వస్తున్న నీటి ప్రవాహాన్ని మంత్రులు, ఎమ్మెల్యేలు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రులు, ఎమ్మెల్యేలు పూజలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర సాగునీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ దేవాదుల ప్రాజెక్టును అన్ని రకాలుగా పూర్తి చేస్తామని ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలకు మాట ఇస్తున్నామని పేర్కొన్నారు. వచ్చే ఏడాది డిసెంబర్ నాటికి దేవాదుల ప్రాజెక్టుకు సంబంధించి అన్ని ఫేజ్ లు, అన్ని లింకులు, అన్ని మోటార్లు, అన్ని పంపులను పూర్తి చేస్తామన్నారు. ఒక పంపును ఆన్ చేసి 600 క్యూసెక్కుల నీటిని విడుదల చేయగలుగుతున్నామని అన్నారు. మరో రెండు పంపులను 15 రోజుల్లోగా ఆన్ చేస్తామని పేర్కొన్నారు. అదేవిధంగా రాజవరంలోని పంపింగ్ పనులను పూర్తి చేస్తామన్నారు. గత పదేళ్లుగా పెండింగ్లో ఉన్న దేవాదుల, ఉమ్మడి నల్గొండలోని ప్రాజెక్టులన్నింటిని పూర్తి చేస్తామన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు నీరు అందించే విధంగా సాగునీటి ప్రణాళిక రూపకల్పనతో తమ ప్రభుత్వం ముందుకెళుతుందన్నారు. దేవాదుల ప్రాజెక్టు మోటార్ పంపులు ద్వారా నీటి విడుదల కార్యక్రమానికి రావడం జరిగిందన్నారు. రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గడచిన 15 నెలలలో రైతుల పట్ల ఇందిరమ్మ ప్రభుత్వం ప్రేమ, అభిమానం ఎలా ఉందో ప్రత్యక్షంగా అనేక సందర్భాలలో మీరు గమనిస్తున్నారు అని పేర్కొన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా ఇచ్చిన ప్రతి హామీని ఇందిరమ్మ ప్రభుత్వం శ్రద్ధతో నెరవేరుస్తుందన్నారు. ఆనాడు దేవాదుల ప్రాజెక్టును ప్రారంభించింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే ప్రాజెక్టు పనులు పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. దేవాదుల మూడో దశకు సంబంధించి ప్రారంభించాలనుకున్నా మని, కొన్ని సాంకేతిక కారణాలవల్ల ఆలస్యం అయిందన్నారు. కొన్ని అనివార్య కారణాల వలన కొంత ఆలస్యమైనప్పటికీ రైతులకు మేలు చేయాలనే ఉద్దేశంతో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆ శాఖ అధికారులతో పనులను పూర్తి చేయించే విధంగా టెక్నికల్ ఇబ్బందులు వచ్చిన వాటన్నింటినీ అధిగమించి ఈరోజు విజయవంతంగా నీటి పంపింగ్ను చేసినట్లు పేర్కొన్నారు. సుమారు 600 క్యూసెక్కుల నీటిని విడుదలవుతుందన్నారు. రాబోయే రోజుల్లో ఈ ప్రాంతాలను ఇందిరమ్మ ప్రభుత్వం మరింత సస్యశ్యామలం చేస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ప్రజలూ, ముఖ్యంగా రైతుల పక్షపాతి అయిన ఇందిరమ్మ ప్రభుత్వంలో రాబోయే రోజుల్లో మరింత మేలు జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ దేవాదుల మూడో పేజ్ పంప్ హౌస్ మోటార్ల ద్వారా రబీ సీజన్లో పంటలను కాపాడాలనే ఉద్దేశంతో కాంట్రాక్టర్లు, ఇంజనీర్లను సాగునీటిపారుదల శాఖ మంత్రి ఆదేశించి పనులన్నీ పూర్తి చేయగా మోటార్ ను ఆన్ చేయడం జరిగిందన్నారు. రైతులకు సాగునీరు అందించాలనే ఉద్దేశంతో ప్రత్యేక చొరవ తీసుకున్న సాగునీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఉమ్మడి జిల్లా ప్రజలు, రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, సాగునీటిపారుదల శాఖ అధికారులు పాల్గొన్నారు.





# నిర్దేశించుకున్న లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలి

**రాష్ట్ర పంచాయతీ శాఖ కార్యదర్శి డీ.ఎన్.లోకేష్ కుమార్**
**50% కొనుగోలు కేంద్రాలను మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేయాలి**
**పెండింగ్ కమిషన్ బకాయిలు ఐకెపి కేంద్రాలకు చెల్లించేలా చర్యలు**
**వృద్ధాప్య ఫించన్ దారులు మరణిస్తే కుటుంబంలో మరొకరికి ఫించన్ మంజూరు వెంటనే చేపట్టాలి**
**స్టిచ్చింగ్ కేంద్రాల ద్వారా ప్రైవేటు ఆర్డర్లు సైతం చేపట్టాలి**
**నవంబర్ వరకు జిల్లా సమైక్య భవనాల నిర్మాణం పూర్తి చేయాలి**
**సెర్ఫ్ కార్యక్రమాల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన పంచాయతీ కార్యదర్శి**



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

సెర్ఫ్ క్రింద నిర్దేశించుకున్న లక్ష్యాలను సకాలంలో పూర్తి చేసేందుకు అధికారులు కృషి చేయాలని రాష్ట్ర పంచాయతీ శాఖ కార్యదర్శి డీ.ఎన్.లోకేష్ కుమార్ అన్నారు. గురువారం రాష్ట్ర పంచాయతీ శాఖ కార్యదర్శి డీ.ఎన్.లోకేష్ కుమార్ సెర్ఫ్ కార్యక్రమాల పై సెర్ఫ్ సీఈఓ డి.దివ్యతో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి వివిధ శాఖల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య పాల్గొన్నారు. రాష్ట్ర పంచాయతీ శాఖ కార్యదర్శి డీఎన్. లోకేష్ కుమార్ మాట్లాడుతూ... యాసంగి మార్కెటింగ్ సీజన్ లో సెర్ఫ్ ద్వారా ఏర్పాటు చేయబోయే ఐకెపి కొనుగోలు కేంద్రాల సంఖ్య గణనీయంగా పెంచాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారని తెలిపారు. ప్రస్తుతం 33% ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఈ సీజన్ నుంచి 50 శాతానికి పెంచేలా ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. జిల్లాలలో ఇతర శాఖల ద్వారా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాలు చేయలేని పక్షంలో ఆ కేంద్రాలను ఐకెపి లకు బదిలీ చేయాలని, అదనపు వారి ధాన్యం దిగుబడి నేపథ్యంలో నూతన కేంద్రాల ఏర్పాటు సైతం స్వశక్తి మహిళా సంఘాలచే ప్రారంభించాలని కలెక్టర్ లకు తెలిపారు. ఐకెపి కొనుగోలు కేంద్రాలకు అవసరమైన తేమ శాతం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, వేయింగ్ యంత్రాలు, ఇతర సామాగ్రి అందించాలని అన్నారు. నూతనంగా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల మహిళ సంఘాల సభ్యులకు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేసినందుకు పౌరసరఫరాల శాఖ నుంచి రావాల్సిన కమిషన్ మహిళా సంఘాలకు అందడం లేదని దీని పై జిల్లా స్థాయిలో కలెక్టర్లు సమీక్ష నిర్వహించి పెండింగ్ కమిషన్ చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని, గన్ని బ్యాగులు రీకన్సిలేషన్ ప్రక్రియ చేపట్టాలని అన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా ప్రతి మండలంలో గోదాముల నిర్మాణానికి సంకల్పించారని, ప్రస్తుతం ఏ మండలాల్లో గోడౌన్లు లేవు గుర్తించి అక్కడ మహిళా సంఘాల ద్వారా గోడౌన్ నిర్మించేందుకు గల అవకాశాలను పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. స్వశక్తి మహిళా సంఘాలచే రైస్ మిల్లుల ఏర్పాటు ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. పౌర సరఫరాల శాఖ , సెర్ఫ్ సమన్వయంతో భారత ఆహార సంస్థకు బియ్యం సరఫరా చేసే దిశగా కార్యాచరణ తయారు చేసుకోవాలని అన్నారు. దివ్యాంగులకు యూ.డి.ఐ.డి కార్డుల జారీ ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా రివ్యూ నిర్వహించి దివ్యాంగులకు నిర్ధారణ పరీక్షల నిర్వహణ కోసం స్లాట్ బుకింగ్ ప్రక్రియ ప్రారంభించాలని అన్నారు. నూతన దరఖాస్తులలో రీన్యూవల్స్ కు ప్రాధాన్యతగా షెడ్యూల్ చేయాలని అన్నారు. నిర్ధారణ క్యాంపుల నిర్వహణ కోసం ఆసుపత్రిలో అవసరమైన సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ లకు సూచించారు. దివ్యాంగులకు ప్రభుత్వ కార్యాలయాల్లో అవసరమైన వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని, అవసరమైన నిధులు విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. కుటుంబంలో వృద్ధాప్య పింఛన్ పొందుతున్న వృద్దులు ఎవరైనా మరణిస్తే, వారి జీవిత భాగస్వామికి అర్హత ఉంటే వెంటనే పెన్షన్ మంజూరు చేయాలని కలెక్టర్ లకు సూచించారు. డిఆర్డిఓ, ఎంపిడిఓ, పంచాయతీ కార్యదర్శి, మున్సిపల్ కమిషనర్లతో సమావేశం నిర్వహించి ఇటువంటి కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. 3 నెలలు ఫించన్ తీసుకోని లబ్దిదారుల వలస వెళ్లినట్లు షిష్టం నమోదు చేస్తుందని అన్నారు. ప్రస్తుతం మన దగ్గర 2 లక్షల 55 వేల 262 లబ్దిదారుల వలస వెళ్లినట్లు ఉందని, ఈ వివరాలను అధికారులు రివ్యూ చేసుకొని పెన్షన్ తీసుకోక పోవడానికి గల కారణాలు తెలుసుకోవాలని, లబ్ధిదారులు మరణిస్తే వివరాలను అప్ డేట్ చేయాలని అన్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలను స్వశక్తి మహిళా సంఘాలతో ట్యాగింగ్ చేసి స్కూల్ యూనిఫాం కుట్టు ప్రక్రియ సకాలంలో జరిగేలా చూడాలని అన్నారు. స్కూల్ యూనిఫాం కుట్టు పనులకు సంబంధించి అవసరమైన కటింగ్ మిషన్, ఇతర పరికరాలు సిద్ధం చేసుకోవాలని, మహిళా సంఘాల ద్వారా కుట్టు పనులు వేగవంతం అయ్యేలా చూడాలని , జూన్ నెల వరకు ఈ పనులు పూర్తి కావాలని అన్నారు. స్కూల్ యూనిఫామ్ కుట్టు పనులకు సంబంధించి కూలీ క్రింద 50 రూపాయలు మాత్రమే వచ్చినట్లు మహిళా సంఘాల సభ్యులు చెబుతున్నారని, దీనిని క్షేత్రస్థాయిలో కలెక్టర్లు రివ్యూ చేసి పెండింగ్ చెల్లింపులకు సంబంధించిన బిల్లులు సమర్పించేలా చూడాలని, ప్రభుత్వానికి సమర్పించిన ప్రతి బిల్లు చెల్లింపు పూర్తవుతుందని అన్నారు. స్వశక్తి మహిళ సంఘాల ద్వారా సృష్టించబడిన స్విచ్చింగ్ సెంటర్ లు పూర్తి స్థాయిలో వినియోగించేలా ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాలకు యూనిఫామ్ కుట్టిన తర్వాత ప్రైవేట్ గా కూడా కుట్టు పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. బ్లౌజ్, పెటికోట్ కుట్టడం వంటి ఆర్డర్ తీసుకోవాలని అన్నారు. మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ బంకులను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించారని, ముందుగా జిల్లా స్థాయిలో పెట్రోల్ బంకుల ఏర్పాటుకు అనువైన భూములు గుర్తించాలని అధికారులకు సూచించారు. అసెంబ్లీ నియోజకవర్గాలు, మండల కేంద్రాల స్థాయిలలో కూడా పెట్రోల్ బంకుల ఏర్పాటుకు కార్యాచరణ ఉంటుందని ఆయన అధికారులకు తెలిపారు. మహిళల చేపట్టే పెట్రోల్ బంక్ లలో ఎలక్ట్రిక్ వాహనాల చార్జింగ్ స్టేషన్, పిల్లలు ఆడుకునేందుకు ఆట స్థలం, క్యాంటీన్, చిన్న చిన్న హోటల్స్ ఏర్పాటు చేసేందుకు వీలుగా ఉండాలని అన్నారు. మహిళా శక్తి మాల్స్ ఏర్పాటు కూడా అవకాశాలు కల్పించాలని అన్నారు. జిల్లా సమాఖ్య భవన నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని, నవంబర్ నాటికి వీటిని ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామీణ సెల్ఫ్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు కు అనువైన స్థలాల ఎంపిక చేయాలని , అనువైన స్థలం ఎంపిక చేసిన వెంటనే ఎన్.ఆర్.ఐ.టి నుంచి 50 లక్షల రూపాయల గ్రాంట్ వస్తుందని అన్నారు. ఇందిరా మహిళా శక్తి బజార్ కింద షాప్స్ ఏర్పాటుకు ప్రతి జిల్లాకు లక్ష్యాలు నిర్దేశించడం జరిగిందని అన్నారు. ఇందిరా మహిళా శక్తి బజార్ లలో ప్రజలకు అవసరమైన సామాగ్రి అందుబాటులో ఉండాలని, బజార్ ఎల్లప్పుడూ ప్రజలతో కిటకిటలాడేలా ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లాలలో వివిధ సమయాలలో నిర్వహించిన తనిఖీలలో అవకతవకలు గమనించి లైసెన్స్ రద్దు చేసిన పెట్రోల్ బంక్ లను మహిళా సంఘాలకు కేటాయించాలని, మహిళా సంఘాల సభ్యులకు 10 లక్షల ప్రమాద బీమా, 2 లక్షల సాధారణ బీమా పథకం ప్రభుత్వం అమలు చేస్తుందని, మరణించిన మహిళా సంఘాల సభ్యుల సరైన డాక్యుమెంట్ లను పరిశీలించి సరైన లబ్ధిదారులకు ఈ సహాయం అందేలా చూడాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా రివ్యూ నిర్వహించి జిల్లాలో ఎంతమంది మహిళా సంఘాల సభ్యులు మరణించారు, వారిలో ఎంత మందికి ప్రమాద బీమా, సాధారణ భీమా అమలు అవుతుంది పరిశీలించి సంబంధిత లబ్ధిదారులకు సహాయం అందజేయాలని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ మేన శ్రీను, పౌర సరఫరాల శాఖ అధికారి కొమరయ్య, పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ మహేందర్, డీఈఓ వాసంతి సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శాసన మండలి సభ్యులకు ఘనసన్మానం









హైదరాబాద్ జై భీమ్ న్యూస్

శాసనమండలిలో పదవీ కాలం పూర్తి చేసుకున్న సభ్యులను ఘనంగా సత్కరించారు. శాసనమండలి ఆవరణలో జరిగిన కార్యక్రమంలో మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పదవీ కాలం పూర్తి చేసుకున్న తొమ్మిది మంది సభ్యులను సత్కరించారు. మార్చి 29వ తేదీతో పదవీ కాలం ముగుస్తున్న టీ.జీవన్ రెడ్డి, కూర రఘోత్తమ రెడ్డి, అలుగుబెల్లి నర్సిరెడ్డి, మహమూద్ అలీ, సత్యవతి రాథోడ్, శేరి సుభాష్ రెడ్డి, యెగ్గె మల్లేశం, మిర్జా రియాజుల్ హుస్సేన్ ఎఫెండీతో పాటు మే 1 వ తేదీతో పదవీ కాలం పూర్తి చేసుకుంటున్న ఎంఎస్ ప్రభాకర్ రావుని సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాష్, మంత్రులు డి. శ్రీధర్ బాబు, దామోదర రాజనర్సింహ, పలువురు శాసనమండలి సభ్యులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

## కేంద్ర ఏకపక్ష నిర్ణయాలను వ్యతిరేకిస్తాం

**అన్ని రాష్ట్రాల ప్రభుత్వాల అనుమతి తీసుకున్నాకే డీలిమిటేషన్ విధానాన్ని నిర్ణయించాలి**

**తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రం పక్షపాతం లేకుండా నిధులు ఇవ్వాలి**

**ప్రాజెక్టుల నిర్మాణం నిధులు లేక ఇంకా పెండింగ్ లోనే ఉంది**

**రాష్ట్రాల ప్రయోజనం కొరకు మాత్రమే లోక్ సభ స్థానాలను పెంచాలి**

**అసెంబ్లీ సమావేశాల్లో క్లారిటీ ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి**

హైదరాబాద్ జై భీమ్ న్యూస్:-

లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన దిశగా కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు, అనుసరించబోయే విధి విధానాలు, రాష్ట్ర ప్రభుత్వాలతో పారదర్శకమైన సంప్రదింపులు జరపకుండా చేస్తున్న కసరత్తు పట్ల తెలంగాణ శాసనసభ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియలో లోక్‌సభ సీట్ల సంఖ్యను యథాతథంగా కొనసాగించడంతో పాటు రాష్ట్రాన్ని యూనిట్‌గా తీసుకుని ప్రస్తుత సరిహద్దులను మార్పు చేయాలని కోరుతూ సభా నాయకుడు, ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన తీర్మానాన్ని శాసనసభ ఆమోదించింది.నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించిన కసరత్తు పారదర్శకంగా ఉండాలని, అన్ని రాష్ట్రాలు, రాజకీయ పార్టీలతో సంప్రదింపులు జరపాలని తీర్మానంలో కోరారు. పునర్విభజనకు ప్రాతిపదిక విషయంలో రాష్ట్రాలతో సంప్రదింపులు జరపకపోవడం, ప్రస్తుత కసరత్తు వల్ల పునర్విభజనలో దక్షిణాది రాష్ట్రాల నష్టం వాటిల్లుతుంది. కేంద్ర ప్రభుత్వానికి తమ అభిమతాన్ని తెలియజేయాలన్న ఉద్దేశంతో శాసనసభ తీర్మానం ప్రతిపాదించినట్టు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సభ ముందు వివరించారు. తీర్మానాన్ని ముఖ్యమంత్రి సభలో ప్రవేశపెడుతూ.. లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన దిశగా కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు, అనుసరించబోయే విధివిధానాలు, రాష్ట్ర ప్రభుత్వాలతో పారదర్శకమైన సంప్రదింపులు లేకుండాజరుగుతున్న కసరత్తుపై ఈ సభ తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తోంది. అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు, అన్ని రాజకీయ పార్టీలు, భాగస్వామ్య పక్షాలతో విస్తృతమైన సంప్రదింపుల తర్వాత పునర్విభజన కసరత్తును పారదర్శకంగా చేపట్టాలని సభ కోరుతోంది. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా జనాభా నియంత్రణ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసిన రాష్ట్రాలకు పునర్విభజన శాపంగా మారకూడదు. జాతీయ జనాభా స్థిరీకరణ ఉద్దేశ్యంతో చేపట్టిన 42, 84 తోపాటు 87వ రాజ్యాంగ సవరణల లక్ష్యాలు ఇంకా నెరవేరలేదనే చెప్పుకోవాలి. జనాభా నియంత్రణ అమలు చేయటం ద్వారా జనాభా వాటా తగ్గిన రాష్ట్రాలు నష్టపోకూడదు. అందుకే, నియోజకవర్గాల పునర్విభజనకు జనాభా ఒక్కటే ప్రామాణికం కాకూడదు. పార్లమెంట్ సీట్ల సంఖ్యను యథాతథంగా కొనసాగించాలి. రాష్ట్రాన్ని యూనిట్‌గా తీసుకుని ఇప్పుడున్న నియోజకవర్గాల సరిహద్దుల మార్పులు చేర్పులు చేయాలి. తాజా జనాభా లెక్కలకు అనుగుణంగా ఎస్సీ, ఎస్టీ సీట్లను పెంచాలి. మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలి. అంతే కాకుండా, ప్రాతినిధ్య ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి, తాజా జనాభా లెక్కల ప్రకారం ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం-2014లో నిర్దేశించిన మేరకు ప్రస్తుతం ఉన్న 119 అసెంబ్లీ నియోజకవర్గాలను 153 వరకు తక్షణమే పెంచాలని ఈ సభ తీర్మానిస్తుంది. అందుకు అవసరమైన రాజ్యాంగ సవరణలను ప్రవేశ పెట్టాలని ఈ సభ కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతోంది అని ప్రతిపాదించారు. ప్రతిపాదిత నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ వల్ల దక్షిణాది రాష్ట్రాలకు నష్టం వాటిల్లుతుందని తమిళనాడు ముఖ్యమంత్రి నిర్వహించిన ఈ రాష్ట్రాల సమావేశం ఆందోళన వ్యక్తం చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారు ప్రస్తావించారు. పునర్విభజన కోసం గతంలో అనుసరించిన విధానాలను సభలో వివరించారు. జనాభా ప్రాతిపదికన పుర్విభజన చేపడితే దక్షిణాది రాష్ట్రాల నుంచి ఉన్న ప్రాతినిథ్యం 24 శాతం మేరకు నష్టం వాటిల్లుతుందని తెలిపారు. తెలంగాణలో 119 అసెంబ్లీ స్థానాలను 153 కు పెంచాలని ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం 2014 లో పేర్కొన్న విషయాన్ని ప్రస్తావించారు. ఆ చట్టంలో పేర్కొన్న విధంగా పునర్విభజన చేపట్టకపోవడాన్ని సభ ముందు వివరించారు. జమ్మూ కశ్మీర్ రాష్ట్రంలో నియోజకవర్గాల పునర్విభజన చేసిన తీరు, సిక్కింలో జరిగిన ప్రక్రియను తెలిపారు. ప్రస్తుతం ప్రతిపాదిత పునర్విభజన దక్షిణాది రాష్ట్రాలకు ఏమాత్రం మంచిది కాదని, క్షేమకరం కాదని, అందుకే రాజకీయాలకు అతీతంగా ఈ తీర్మానం ప్రవేశపెట్టినట్టు వివరించారు.

## పదో తరగతి పేపర్ లీకేజీపై విద్యార్థి పిటిషన్

**వచ్చేనెల 7న కౌంటర్ దాఖలు చేయాలని కోర్టు ఆదేశం**

నల్గొండ, మార్చి27(జై భీమ్ న్యూస్): నకిరేకల్ టెన్త్ పేపర్ లీకేజీ వ్యవహారంలో విద్యార్థిని కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. తన డిబార్‌ను రద్దు చేసి పరీక్షలు రాసేందుకు అనుమతి ఇవ్వాలని లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేసింది. విద్యాశాఖ సెక్రటరీ, బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ సెక్రెటరీ, నల్గొండ డీఈవో, ఎంఈవో, నకిరేకల్ పరీక్ష కేంద్రం సూపరింటెండెంట్‌లను ప్రతివాదులుగా విద్యార్థిని పేర్కొంది. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం.. ఏప్రిల్ 7న కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదులకు ఆదేశాలు జారీ చేసింది. కాగా నల్గొండ జిల్లా శాలిగౌరారానికి చెందిన విద్యార్థిని టెన్త్ పేపర్ లీకేజీలో వ్యవహారంలో డిబార్ అయింది. దీంతో ఆమె హైకోర్టును ఆశ్రయించింది. పదవ తరగతి పరీక్ష పేపర్ లీకేజీ ఘటన రాజకీయ దుమారం రేపుతోంది. ఈ వ్యవహారానికి సంబంధించి నకిరేకల్ పోలీస్‌స్టేసన్‌లో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కేసు నమోదు అయ్యింది. పది పరీక్షల్లో మాస్ కాపీయింగ్ నిందితులతో మున్సిపల్ చైర్మన్‌కు సంబంధాలు ఉన్నాయంటూ కేటీఆర్ ట్వీట్ చేశా రు. దీంతో కేటీఆర్ ట్వీట్‌పై నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రజిత, శ్రీనివాస్ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో కేటీఆర్‌పై నకిరేకల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తమపై తప్పుడు ఆరోపణలు చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో కేటీఆర్‌పై నకిరేకల్ పోలీస్‌స్టేషన్‌లో రెండు కేసులు నమోదు అయ్యాయి. కాంగ్రెస్ నాయకుడు ఉగ్గడి శ్రీనివాస్ కూడా సోషల్ మీడియాపై ఫిర్యాదు చేశారు.

## నిశ్చితార్థం అయిన తర్వాత బట్టతల ఉందని పెళ్లికి నిరాకరణ

**మనస్తాపంతో యువకుడి బలవన్మరణం**

హైదరాబాద్,మార్చి27(జై భీమ్ న్యూస్): నిశ్చితార్థం అయిన తర్వాత పెళ్లికి యువతి నిరాకరించడంతో యువకుడు మనస్తాపంతో ఆత్మహత్యకు పాల్పడిన ఈ విషాదకర ఘటన హైదరాబాద్‌లో చోటుచేసుకుంది. సికింద్రాబాద్ జీఆర్పీ పోలీసుల కథనం ప్రకారం.. గుజరాత్‌కు చెందిన ప్రకాష్‌మాల్ దంపతులకు ఇద్దరు కుమారులు.. వీరిలో చిన్న కుమారుడు పురోహిత్ కిషోర్ ఎంబీబీఎస్ డాక్టర్‌గా అల్వాల్ బస్తీ ఆసుపత్రిలో పనిచేస్తున్నాడు.. ఈ క్రమంలోనే.. కిషోర్‌కు కొన్నిరోజుల కిందట ఓ అమ్మాయితో నిశ్చితార్థం జరిగింది. అంతా బాగానే ఉందనుకున్న క్రమంలోనే.. కిషోర్ కు బట్టతల ఉండడం, ఇతర కారణాల వల్ల ఆ అమ్మాయి అతనితో పెళ్లికి నిరాకరించింది.. దీంతో నిశ్చితార్థం అర్ధాంతరంగా రద్దయింది. ఆ తర్వాత కిషోర్ కు వివాహం చేసేందుకు కుటుంబసభ్యులు సంబంధాలను చూస్తున్నా కుదరడం లేదు.. దీంతో తీవ్ర మనోవేదనకు గురైన కిషోర్ బుధవారం ఉదయం తన ద్విచక్రవాహనంపై ఇంట్లో నుంచి బటయకు వెళ్లాడు.. ఆ తర్వాత బొల్లారం వెళ్లి అక్కడ రైల్వేస్టేషన్ వద్ద వాహనాన్ని ఉంచాడు.. అనంతరం సమీపంలోని క్యావలరీ బ్యారక్ రైల్వేస్టేషన్ ప్రాంతానికి చేరుకున్న కిషోర్.. నిజామాబాద్ నుంచి సికింద్రాబాద్‌కు వస్తున్న హుజూర్‌సాహిబ్ నాందేడ్ ఎక్స్‌ప్రెస్ రైలుకింద పడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.. గుర్తించిన రైలు లోకో పైలెట్.. జీఆర్పీ పోలీసులకు సమాచారాన్ని అందించారు.. వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు.. అతని వద్ద ఉన్న గుర్తింపు కార్డు చిరునామా ఆధారంగా కుటుంబ సభ్యులకు సమాచారాన్ని అందించారు.. అనంతరం మృతదేహాన్ని మార్చురీకి తరలించారు. గురువారం పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించనున్నట్లు పోలీసులు తెలిపారు. కాగా.. కిషోర్ మృతితో కుటుంబంలో విషాదఛాయులు అలుముకున్నాయి..

## దంచికొడుతున్న ఎండలు

హైదరాబాద్,మార్చి27(జై భీమ్ న్యూస్): తెలంగాణలో ఎండలు మండుతున్నాయి. ఇటీవల ద్రోణి కారణంగా రెండుమూడురోజులు వర్షాలు కురవడంతో ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. ప్రస్తుతం వర్షాలు తగ్గడంతో ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. రాబోయే నాలుగు రోజుల్లో ఉష్ణోగ్రతలు భారీగా పెరిగే అవకాశం ఉందని హెచ్చరించింది. పగటి ఉష్ణోగ్రతలు 2 నుంచి 3 డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని పేర్కొంది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాలకు ఆరెంజ్. మిగతా జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. నిన్న ఉమ్మడి నిజామాబాద్ అధికంగా 40.1 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఇక రాష్ట్రంలో పొడి వాతవరణం ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంది. రాష్ట్రంలో రోజురోజుకూ ఎండలు పెరుగుతుండడంతో జనం ఉక్కపోతతో అల్లాడుతున్నారు. ఎండలతో జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

## పాస్టర్ "హత్యపై" "స్పష్టత" ఇవ్వని ప్రభుత్వం

మొదటి పేజీ తరువాయి



లోతైన కోణంలో విచారణ అంశాలను పరిగణలోనికి తీసుకొని పాస్టర్ మరణం ముమ్మాటికి హత్యనని నిర్ధారణకు రావాల్సి ఉందన్నారు.ప్రవీణ్ పగడాల పరిజ్ఞానాన్ని తట్టుకోలేకనే హతమార్చారని దిగ్భ్రాంతి చెందారు.పోలీస్ విచారణ పారదర్శకంగా జరపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వైద్య నిపుణులు,పోస్టుమార్టం నివేదిక నిపుణులు,కేసును విచారిస్తున్న పోలీస్ అధికారులు హత్య ఆధారాలను స్పష్టంగా వివరించలేకపోతున్నారన్నారు. పాస్టర్ వాడిన వాహనానికి ఎక్కడ యాక్సిడెంట్ జరిగినట్లుగా ఆనవాళ్లు లేవన్నారు.పైగా తలకు సంబంధించిన భాగంలోనే బలమైన గాయాలు కావడంతో హత్య జరిగినట్లుగా తేలిపోతుందన్నారు. అనుమానాస్పద మృతిని చేదించాల్సిన అధికార యంత్రంగాలు తెలుగు రాష్ట్రాల ప్రజలను తప్పుదోవ పట్టించొద్దన్నారు.నిజాయితీని నిర్భయంగా విచారిస్తూ ప్రవీణ్ కేసుకు సంబంధించిన వివరాలను సంకోచించకుండా వెల్లడించాలన్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విచారణను వేగవంతం చేయకుండా క్రైస్తవ సమాజాన్ని రెచ్చగొట్టే ప్రయత్నాలకు పూనుకుంటుందన్నారు.ఇంత పెద్ద టెక్నాలజీ అందుబాటులో ఉన్నప్పటికీ హత్యను చేదించడంలో అధికారులు ఎందుకు నసుగుతున్నారన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్ని కుట్రలు పండిన ముమ్మాటికి అది హత్యేనన్న సంగతిని ప్రపంచమంతా పసిగట్టినట్టుగా ఎప్పుడో తేలిపోయిందన్నారు. మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి తక్షణమే బయటకు వచ్చి క్రైస్తవులకు అండగా నిలవాలన్నారు.పాస్టర్ల జీవితాలకు రక్షణ లేకుండా చేస్తున్న ప్రభుత్వాలకు కాలమే తగిన రీతిగా బుద్ధి చెబుతుందన్నారు. సంఘటన జరిగిన పరిసర ప్రాంతాలను ఏ కోణంలో దర్యాప్తు చేస్తున్నారో వివరాలు బయటపడక ముందే కొన్ని సోషల్ మీడియా గ్రూపులలో యాక్సిడెంట్ గా తేలిపోయిందని ప్రచారాలు చేస్తుండడం ఎంతో బాధేస్తుందన్నారు. సమాజానికి నిజాయితీవంతమైన సమాచారాన్ని చేరావేయవలసిన మీడియా ఒక వర్గానికి అనుకూలంగా మరొక వర్గానికి వ్యతిరేకంగా ప్రచారాలు చేస్తుండడం క్రైస్తవుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీస్తుందన్నారు. పాస్టర్ ప్రవీణ్ హత్యపై సాంకేతిక నిపుణులతో డిబేట్స్ నిర్వహించాల్సిందిపోయి ఎవరికి తోచిన విధంగా వాళ్ళు దుష్ప్రచారాలు చేస్తుండడం ఇకనైనా మానండి అంటూ హితవు పలికారు.

**కేసు విచారణ వేగవంతం చేయండి..**

వైసిపి ప్రభుత్వంలో ఉన్నప్పుడు చిన్నచిన్న కేసులకే అంగీలు చెంపుకునే కార్యక్రమాలు చేసిన కూటమి రాజకీయ నేతలు ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన దైవజనులు రెవరెండ్ పగడాల ప్రవీణ్ హత్యపై స్పందించకుండా ఎందుకు తప్పించుకుంటున్నారు అంటూ తీవ్రంగా హెచ్చరించారు. విచారణ కొనసాగిస్తున్న పద్ధతిని పూర్తిగా తప్పు పట్టారు.కేవలం 6 కిలోమీటర్ల 300 మీటర్ల వ్యవధిలో సుమారు మూడు సీసీ కెమెరాలు రికార్డులను పరిశీలించిన అధికారులు ఎక్కడ చూసినా ప్రవీణ్ పాస్టర్ ఉపయోగించిన వాహనానికి యాక్సిడెంట్ జరిగినట్లుగా ఆనవాళ్లు కనిపించలేకున్నప్పటికీ కూటమి ప్రభుత్వం.... ప్రభుత్వ యంత్రాంగాలు మృతి పట్ల జరిగిన సంఘటనలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారే తప్ప నిజాన్ని సమాజానికి వ్యక్తపరచలేకపోతున్నారన్నారు.విచారణలో భాగంగా రాత్రి 11.31 నిమిషాలకు ప్రవీణ్ తన బైక్ పై కొవ్వూరు టోల్ గేటును క్రాస్ చేసిన సీసీ కెమెరా ఫుటేజ్ ని తీసుకున్న పోలీస్ అధికారులు 11:43 నిమిశాల వరకు సంఘటన జరిగిపోయినట్లుగా భావిస్తున్నప్పుడు కేవలం 12 నిమిషాల వ్యవధిలో ఏం జరిగిందనే దానిపై సమగ్ర విచారణ జరిపించాల్సి ఉందన్నారు.కొవ్వూరు టోల్ గేటు కు ముందు కొవ్వూరు టోల్గేట్ తర్వాత పాస్టర్ ప్రవీణ్ ప్రయాణం చేస్తున్న రహదారులపై ఉన్నటువంటి సెల్ఫోన్ టవర్ లొకేషన్స్ ఆధారంగా ఏ ఏ మొబైల్ నెంబర్ సంబంధించిన వ్యక్తులు ఆట్టి టవర్ లోకేషన్ పరిధిలో సంచరించారో నెట్వర్క్ ఆధారంగా పసిగట్టాల్సి ఉందన్నారు.వాహనాలు తాకినట్లుగా ఎక్కడ ఆనవాళ్లు లేనప్పుడు టోల్గేట్ క్రాస్ కాకముందుకే దాడి జరిగిందా టోల్గేట్ దాటాక దాడి జరిగిందా అనే కోణంలో విచారించాల్సి ఉందన్నారు. పోస్టుమార్టం రిపోర్ట్ లో విచక్షణ రహితంగా ముఖంపై దాడి జరిగినట్లు ఆనవాళ్లను రాసుకున్న వైద్య నిపుణులు ఇంత పెద్ద కేసులో ప్రాథమిక పోస్టుమార్టం నివేదికను ఎందుకు బయట పెట్టడం లేదంటూ తీవ్రంగా హెచ్చరించారు. వైద్య నిపుణులు కేసును తారుమారు చేసే ప్రయత్నాలు గనుక చేసినట్లయితే యావత్ క్రైస్తవ సమాజం సహించదని హెచ్చరించారు. సంఘటన జరిగిన ప్రాంతంలో కర్రలకు రక్తమున్నట్లు వ్యక్తిపై రాయల్ ఎన్ఫీల్డ్ వాహనము పూర్తిగా పడి ఉన్నట్లు కనిపిస్తున్నప్పటికిని అనుమానాస్పద కేసు వివరాలను హత్య కేసుగా నిరూపించడానికి ఎంత సమయం పడుతుందో ఇటు అధికారులు కానీ అటు ప్రభుత్వంగాని స్పష్టంగా తేల్చలేకపోతున్నారన్నారు. పాస్టర్ వాడిన మొబైల్ ఆధారంగా తనను వేధింపులకు గురిచేసిన ఫోన్ కాల్స్ ఆధారాలను మెసేజ్ ఆధారాలను తనపై వ్యక్తిగతంగా కక్ష సాధింపుతో సోషల్ మీడియాలో హెచ్చరిక పోస్టులు పెట్టిన వ్యక్తులను క్షుణ్ణంగా పరీక్షించి విచారించి కేసు దర్యాప్తును వేగవంతం చేయాలన్నారు. క్రైస్తవ ప్రపంచమంతా హత్య జరిగినట్లుగా నిర్ధారణకు వస్తుండగా కూటమి ప్రభుత్వం క్రైస్తవ పాస్టర్ను పొట్టన పెట్టుకున్నారని బదునాం మోయద్దన్నారు. కేసు విచారణకు సంబంధించిన పూర్తి ఆధారాలను త్వరగా వెలుగులోనికి తెచ్చి తెలుగు రాష్ట్రాల ప్రజలకు క్రైస్తవ సమాజానికి తెలియపరచాల్సిన అవసరం ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రభుత్వం ఎంత నిర్లక్ష్యం చేస్తే అంత మూల్యం చెల్లించుకోవాల్సిన పరిస్థితులు వస్తాయన్న సంగతిని మర్చిపోవద్దన్నారు. ఆంధ్రప్రదేశ్ సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులు మౌనం వీడి కేసు విచారణను, కేసు దర్యాప్తును వేగవంతంగా పూర్తి చేసి హత్య కేసును చేదించి నిందితులను కఠినాతి కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. క్రైస్తవుల మౌనాన్ని, క్రైస్తవుల సహనాన్ని, క్రైస్తవుల ఓపికను, క్రైస్తవుల క్రమశిక్షణను, పరీక్షించినట్లయితే పరిస్థితుల పరిణామం ప్రభుత్వం ఊహించని రీతిలో ఉంటుందని గుర్తుంచుకోవాలన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# అక్రమ వలసదారులకు ఇదేమీ ధర్మసత్రం కాదు

**చట్టబద్దంగా వచ్చే వారికి స్వాగతం పలుకుతాం**
**దేశాభివృద్ధికి సహకరించే వారికి మద్దతు ఉంటుంది**
**ఇమ్మిగ్రేషన్ బిల్లుపై చర్చలో హోంమంత్రి అమిత్ షా**

**న్యూఢిల్లీ,మార్చి27(జై భీమ్ న్యూస్):**

అక్రమంగా దేశంలోకి ప్రవేశించే వారికి చోటు లేదని, ఇదేమీ ధర్మసత్రం కాదని కేంద్రహోంశాఖ మంత్రి అమిత్ షా కఠినంగా హెచ్చరించారు. విద్యా, వ్యాపార పరంగా భారత్‌లోకి విదేశీయులను ఆహ్వానిస్తామని అన్నారు. కానీ, దురుద్దేశంతో దేశంలోకి ప్రవేశించే వారి పట్ల కఠిన వైఖరితో ఉంటామని హెచ్చరించారు. దేశాభివృద్ధికి సహకరించే వారికి మేము ఎల్లప్పుడు సహకరిస్తాం. కానీ,

దురాలోచనతో దేశంలోకి ప్రవేశించి.. హాని కలిగించాలనుకునే వారి పట్ల మోదీ సర్కారు కఠిన వైఖరి అవలంబిస్తుంది. ఎట్టి పరిస్థితుల్లోనూ వారిని దేశంలో అడుగు పెట్టనివ్వం. అలాంటి వారికి మా దేశం ధర్మశాల కాదని గుర్తు పెట్టుకోవాలని అమిత్ షా హెచ్చరించారు. పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లో ఇమ్మిగ్రేషన్ బిల్లును లోక్‌సభ గురువారం ఆమోదించింది. చొరబాటు, అక్రమ వలసలను ఆపడం లక్ష్యంగా తీసుకువచ్చిన ఈ బిల్లు పేరు ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారిన్ బిల్లు 2025. ఈ సందర్భంగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. దేశాభివృద్ధి కోసం వస్తున్న వలసదారులను మేము స్వాగతిస్తామని హోంమంత్రి లోక్‌సభలో వెల్లడించారు. విద్య, వ్యాపారం, పరిశోధన కోసం దేశానికి వచ్చే వారిని మేము స్వాగతిస్తాము. 2047 నాటికి దేశం అభివృద్ధి చెందిన దేశంగా మారాలనేది ప్రధాని మోడీ లక్ష్యం. అందుకే చాలా పాత చట్టాలను రద్దు చేశామన్నారు. వలస అనేది ఒక ప్రత్యేక సమస్య కాదు. దేశంలోని అనేక సమస్యలు దీనితో ముడిపడి ఉన్నాయి. జాతీయ భద్రత దృష్ట్యా, దేశ సరిహద్దులోకి ఎవరు ప్రవేశిస్తారో తెలుసుకోవడం చాలా ముఖ్యం. దేశ భద్రతకు హాని కలిగించే వారిపై తీవ్రంగా వ్యవహరిస్తామని అన్నారు. ఈ బిల్లు దేశ భద్రతను బలోపేతం చేస్తుందని, 2047 నాటికి భారతదేశం ప్రపంచంలోనే అత్యంత అభివృద్ధి చెందిన దేశంగా అవతరించేందుకు సహాయపడుతుందని కేంద్ర హోం మంత్రి అన్నారు. ఈ బిల్లు చట్టరూపం దాల్చిన తర్వాత, వలసలు, విదేశీ పౌరులకు సంబంధించిన నాలుగు పాత చట్టాలు కూడా రద్దు చేయబడతాయి. దీంతో అక్రమ చొరబాటు- దారులకు అడ్డుకట్టపడుతుంది. ఇమ్మిగ్రేషన్ అండ్ విదేశీ బిల్లు 2025 చట్టంగా మారిన తర్వాత ప్రభుత్వం 4 చట్టాలను రద్దు చేస్తుంది. వీటిలో విదేశీయుల చట్టం 1946, పాస్‌పోర్ట్ చట్టం 1920, విదేశీయుల నమోదు చట్టం 1939, వలస చట్టం 2000 ఉన్నాయి. ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారినర్స్ బిల్లు 2025 ప్రకారం.. ఎవరైనా నకిలీ పాస్‌పోర్ట్ లేదా వీసా ఉపయోగించి భారత్ లోకి ప్రవేశిస్తే లేదా దేశంలో ఉంటున్నట్లు- తేలితే ఏడు సంవత్సరాల వరకు జైలు శిక్ష, రూ. 10 లక్షల వరకు జరిమానా విధించనున్నారు. ఈ బిల్లు భారత్ సందర్శించే ప్రతి విదేశీయుడి గురించిన మొత్తం సమాచారాన్ని స్వీకరిస్తుందని షా తెలిపారు. అక్రమంగా మయన్మార్ నుంచి దేశంలోకి వచ్చే రోహింగ్యాలు, బంగ్లా దేశీయుల సంఖ్య పెరిగిపోయిందని.. వ్యక్తిగత ప్రయోజనాలతో లోనికి రానిస్తే అది భారత్‌కు సురక్షితం కాదని హితవు పలికారు. ఇమ్మిగ్రేషన్ బిల్లు దేశ భద్రతను పటిష్టం చేయడంతో పాటు- 2047 నాటికి భారత్‌ను ప్రపంచంలోనే అత్యంత అభివృద్ధి చెందిన దేశంగా రూపుదిద్దుకునేందుకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పశ్చిమ బెంగాల్‌లోని అధికార పార్టీ టీ-ఎంసీపై అమిత్ షా తీవ్ర ఆరోపణలు చేశారు. సీఎం మమతా బెనర్జీ నేతృత్వంలోని టీఎంసీ ప్రభుత్వం అక్రమ చొరబాట్లపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. చొరబాట్లను నివారించేందుకు కంచె ఏర్పాటు కోసం ఆ ప్రభుత్వం భూమిని కేటాయించలేకపోయింది. వారు చొరబాటుదారులపై దయ చూపుతున్నారు. అందుకే 450 కిలోమీటర్ల సరిహద్దులో కంచె వేసే పనులు పూర్తి కాలేదు. అక్రమ వలసదారులకు రాష్ట్ర ప్రభుత్వం ఆధార్ కార్డులు అందించి వివిధ ప్రాంతాల్లో వారికి సౌకర్యాలు కల్పిస్తోంది. దక్షిణ 24 పరగణాలలో అధిక సంఖ్యలో ఆధార్ కార్డులను గుర్తించాం. కానీ ప్రజలు చింతించాల్సిన అవసరం లేదు. వచ్చే ఏడాది బెంగాల్‌లో భాజపా ప్రభుత్వం ఏర్పాటుకాబోతుందని, అప్పుడు వారి భరతం పడతామని అన్నారు.

# వచ్చే ఏడాది డిసెంబర్‌లోగా దేవాదుల పూర్తి

**దేవన్న పేట పంప్‌హౌజ్ ప్రారంభించిన మంత్రులు**

**వరంగల్,మార్చి27(జై భీమ్ న్యూస్):**

వచ్చే ఏడాది డిసెంబర్‌లోగా దేవాదుల ప్రాజెక్టు పనులన్నీ పూర్తి చేస్తామని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. దేవాదుల ప్రాజెక్టులో భాగంగా దేవన్నపేట వద్ద నిర్మించిన పంప్ హౌజ్‌ను మంత్రులు ఉత్తమ్, పొంగులేటి స్విచ్ ఆన్ చేసి గురువారం ప్రారంభించారు. అనంతరం ధర్మసాగర్ రిజర్వాయర్ వద్ద గోదావరి జలాలకు మంత్రులు ఇద్దరు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. వరంగల్ ప్రజలకు మాటిస్తున్నాం.. 2026 డిసెంబర్ లోగా దేవాదుల ప్రాజెక్ట్ మొత్తం పూర్తి చేస్తామని పేర్కొన్నారు. రెండున్నర దశాబ్దాలుగా దేవాదుల ప్రాజెక్టు నిర్మాణంలో ఉంది. ఇందులో మూడవ ఫేస్ దేవన్నపేట పంప్ హౌజ్‌ను ఇవాళ ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. 600 క్యూసెక్కుల నీటిని ఈ మోటార్ ద్వారా ఎత్తిపోస్తున్నామని తెలిపారు. 15 రోజుల్లో మరొక మోటార్‌ను అందుబాటు-లోకి తీసుకొస్తామని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని పెండింగ్ ప్రాజెక్టులను తక్కువ ఖర్చుతో పూర్తిచేసి సాగు, తాగు నీరందిస్తామని పేర్కొన్నారు. మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాలేకపోయినా ఇందిరమ్మ ప్రభుత్వం అందరి సంక్షేమ కోసం పని చేస్తోందని అన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో స్టార్ట్ అయిన దేవాదుల పనులు ఇప్పుడు అదే ప్రభుత్వంలో పూర్తి అవుతున్నాయన్నారు. దేవాదుల ప్రాజెక్ట్‌లోని దేవన్నపేట మోటారును ప్రారంభించామని.. దీని ద్వారా 600 నుంచి 650 క్యూసెక్కుల నీళ్లు ధర్మసాగర్‌కు చేరుతాయని తెలిపారు. తెలంగాణను సస్యశ్యామలంగా మార్చేందుకు ఇందిరమ్మ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఒక మోటార్ ఆన్ చేసి 600 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. అక్కడి నుంచి గోదావరి జలాలు ధర్మసాగర్ రిజర్వాయర్‌లోకి చేరుకున్నాయి. అనంతరం అక్కడ ఇద్దరు మంత్రులు పూజలు నిర్వహించారు. 15 రోజుల్లో మరో మోటార్ ఆన్ చేస్తామన్నారు. గత ప్రభుత్వం దేవాదుల ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసిందని, ఈ ఏడాది చివరికల్లా దేవాదుల ప్రాజెక్టు అన్ని దశల పనులు పూర్తి చేస్తామని తెలిపారు.

# అసెంబ్లీ సమావేశాలతో ఉపయోగమెవరికి

**సమావేశాల చర్చల్లో అసెంబ్లీ గౌరవాన్ని గంగలో కలుపుతున్నారు**
**కాంట్రాక్టు టెండర్ల రూపంలో పర్సంటేజీలు దంచుకుంటున్న మంత్రులు, నాయకులు ఎవరు**
**అధికారులు స్వేచ్ఛగా ప్రజలకు న్యాయం చేయలేకపోతున్నారు**
**కులాన్ని బట్టి గౌరవం ఇస్తున్నారు**
**సైబరాబాద్ ప్రాంతంలోని భూములు ఎవరివశం అయ్యాయి**
**హైదరాబాదును దోచుకుంటున్న మంత్రేవరు**
**ఎండాకాలం మంచినీటి సమస్యను అదిగమించేది ఎలా**
**మంత్రులకు.... నాయకులకు స్వేచ్ఛ ఉందా.!**
**పేదలకు అందించాల్సిన సంక్షేమ పథకాల అమలుపై దృష్టి పెట్టండి**
**డాక్టర్ బరిగెల శివ**

**హైదరాబాద్ జై భీమ్ డేస్క్:-**

పార్టీ కండువలు మార్చిన నాయకులకే మంత్రి పదవులు లభించబోతున్నాయంటూ డాక్టర్ బరిగెల శివ అభిప్రాయపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో మూడవ దఫాగా కొనసాగిన అసెంబ్లీ సమావేశాలు కేవలం రాజకీయ నాయకుల లబ్ధి కోసమే కొనసాగినట్లుగా ఉందన్నారు. ప్రతిపక్షాలు హుందాతనం లేకుండా వ్యవహరించడం ఒకేత్తేతే ప్రభుత్వం జవాబుదారీతనాన్ని మరిచి విమర్శ ప్రతి విమర్శలకు సమయం కేటాయిస్తూ సభ మర్యాదలను అగౌరవపరచినట్లుగా సమావేశాలు ముందుకు సాగాయన్నారు. 17 నెలలుగా ఒక లక్ష 58 వేల కోట్ల రూపాయల అప్పును తీసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కువ శాతం డబ్బులను పాత కాంట్రాక్టు టెండర్ల రూపంలో పెండింగ్లో ఉన్న బకాయిలకు చెల్లించినట్లుగా ప్రభుత్వ కార్యాలయాలలో నెలకొల్పబడిన ఆధారాలు వెల్లడిస్తున్నాయన్నారు. ప్రజాసేవ పట్ల ఉత్కంఠత రేకెత్తించే నిర్ణయాలను ప్రవేశపెట్టాల్సిన ప్రతి సందర్భంలో సభలో గొడవలు జరుగుతుండడం ప్రతిపక్ష నాయకులు సభను వదిలి వాకౌట్ చేస్తుండడం సాదరణంగా జరిపోయిందన్నారు. అసెంబ్లీ గౌరవం మర్యాదలను కాస్త బజారునకీడుస్తున్నారని తీవ్ర ఆవేదన చెందారు. తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడ చూసిన కులాలను, మతాలను రెచ్చగొడుతున్నారని దాని ప్రభావం తెలుగు రాష్ట్రాల ఉనికిని పూర్తిగా దెబ్బతీస్తుందన్నారు. రాజకీయ నాయకుల లోపాలను, ప్రభుత్వాల ఆగడాలను ప్రశ్నిస్తున్న ప్రతి సందర్భంలో ప్రజలను తప్పుదోవ పట్టించడానికి శాంతియుత మార్గంలో నడుస్తున్న సమాజంపై మతాల రూపంలోని అహింసను ప్రోత్సహిస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యా హక్కుల కోసం నిధులు కేటాయించకపోవడం విద్యానిర్బంధమేనన్నారు. ఎండాకాలంలో నీటి ఎద్దడి ఎక్కువైపోవడంతో తాగునీరుపై అనేక సమస్యలు ఉత్పన్నమయ్యే ఆస్కారం ఉందన్నారు. కులాన్ని బట్టి గౌరవం ఇస్తున్న నేటి దినాల్లో గ్రామస్థాయి,కార్పొరేషన్ స్థాయి, నియోజకవర్గస్థాయి,పార్లమెంటు స్థాయి, చివరకు రాష్ట్రస్థాయి వరకు కాంట్రాక్ట్ పనుల రూపంలో దోచుకోవడమే తప్ప సామాన్య ప్రజలకు లబ్ధి చేకూరుస్తున్నది అనుకున్న స్థాయిలో కనిపించడం లేదన్నారు. డబ్బుల సంపాదనను వ్యసనంగా మార్చుకుని దోసుకునుడు దాచుకొనుడుకు నాయకులంతా అలవాటు పడుతున్నారు తప్ప ప్రజాసేవకు కట్టుబడి పని చేస్తున్నది లేదన్నారు. ప్రతిపక్షాలు 10సంవత్సరాలుగా కొనసాగించిన వ్యాపారాలను నేటికీ సురక్షితంగా కొనసాగించుకుంటూ ప్రభుత్వంపై పోరాటం చేస్తున్నామంటూ, ప్రభుత్వానికి ప్రత్యర్థుల మంటూ లోపాయకర రాజకీయాలు కొనసాగిస్తున్నారన్నారు. సెటిల్మెంట్లకు కేరాఫ్ అడ్రస్ గా ప్రభుత్వ కార్యాలయాలు మారిపోతున్నాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా బడ్జెట్ ప్రవేశపెట్టిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఇప్పటివరకు పాత బకాయిల రూపంలో కాంట్రాక్టర్లు దారులకు ఎన్ని వేల కోట్ల రూపాయలు చెల్లించారో ఆధారాలను బయటపెట్టాలన్నారు. ప్రజా పాలన పేరు మీద ప్రభుత్వ పాలనను ప్రారంభించిన కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర పాలన ఎటువైపు తీసుకెళుందో మేధావులకే అర్థం కాలేకపోతుందన్నారు. పరిపాలన విషయంలో సీఎం రేవంత్ రెడ్డి సంపూర్ణ క్లారిటీతో ఉన్నప్పటికీ కిందిస్థాయి మంత్రులు ప్రజాపాలనకు కొరకరాని కొయ్యలా తయారై వ్యాపారాల పేరుమీద ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారన్నారు. ప్రతి నాయకుడు ఒక్కొక్క కాంట్రాక్ట్ టెండర్ రూపంలో 10 నుండి 15శాతం తీసుకుంటున్నట్లు కాంట్రాక్టు టెండర్దారులు సమర్పిస్తున్న టెండర్ బిల్స్ బహిర్గతం చేస్తున్నాయన్నారు. అసెంబ్లీ సమావేశాలలో గంటకు 15 లక్షల చొప్పున మెయింటెనెన్స్ చార్జీలను కడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం కోట్ల రూపాయల సొమ్మును నిరూపయోగంగా ఖర్చు చేసిందనే వాదనలు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వినిపిస్తున్నాయన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో కులాన్ని బట్టి పదవులు, కులాన్ని బట్టి పోస్టింగులు, కులాన్ని బట్టి అణిచివేతలు,కులాన్ని బట్టి పదోన్నతులు, కులాన్ని బట్టి మంత్రి పదవులు, కులాన్ని బట్టి రాజకీయ లబ్ధి చేకూర్చడం,కులాన్ని బట్టి కాంట్రాక్టు పేర్ల మీద దోచుకోవడం లాంటివి కొనసాగిస్తుండడం అప్రజాస్వామికమన్నారు. కాంట్రాక్టు టెండర్ల రూపంలో పర్సంటేజీలు దంచుకుంటున్న మంత్రులు ఎవరంటూ తెలంగాణ ప్రజలు ప్రశ్నిస్తున్నారన్నారు. హైదరాబాద్ ప్రధాన ప్రాంతమైన సైబరాబాద్ ప్రాంతంలోని భూములను కబ్జాలు పెడుతుంది ఎవరన్నారు. మంత్రుల లబ్ధికోసం కేవలం ఉమ్మడి హైదరాబాద్ ప్రాంతంలోని భూములను కబ్జాలు పెట్టేందుకే గత ప్రభుత్వం కొనసాగించిన ధరణి చట్టాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నేటికీ కొనసాగిస్తుండడం ప్రజాపాలనా అంటూ ప్రశ్నించారు. హైదరాబాద్ ప్రాంతాల్లో అన్ని రకాల కరుడుగట్టిన దోపిడీ జరుగుతుందని దానిపై ఒక మంత్రి పేరు బహిరంగంగా వినిపిస్తుందన్నారు. పార్టీల కండువలు మార్చిన వాళ్లకు మంత్రి పదవులు ఇస్తే రాష్ట్ర ప్రయోజనాల కోసం సామాజిక న్యాయ కోణంలో పోరాటం చేసిన నాయకుల కులాల భవిష్యత్తు ఏం కావాలని సూటిగా అడిగారు. ఢిల్లీ పెద్దలకు సూట్ కేసులు మోసినోళ్లకే మంత్రి పదవులు కేటాయిస్తే కాంగ్రెస్ పార్టీలో సామాజిక న్యాయం పూర్తిగా లోపిస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ఆదాయం ఎటు పోతుంది అంటూ ప్రభుత్వాన్ని నిలదీశారు. భూభారతి చట్టం ఆలస్యం అవుతుండడంతో రైతుల ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయన్నారు. ప్రభుత్వ వైఖరి మారకపోతే పేద ప్రజలు గోరాతి గోరంగా ఇబ్బందులను ఎదుర్కోవాల్సిన పరిస్థితులు వస్తాయన్నారు. అప్పులు తెచ్చిన సొమ్మును కాంట్రాక్ట్ పాత బిల్లుల బకాయిలకు చెల్లించడంలో ప్రధాన పాత్ర పోషిస్తున్న రాజకీయ నాయకులు ఎవరు అంటూ తీవ్రంగా మందలించారు. పేద విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. కాంట్రాక్ట్ పనుల కాడ వేలకోట్ల రూపాయలు చెల్లిస్తున్న ప్రభుత్వం విద్యా ,వైద్యం, ఉద్యోగం కాడ, నిధులు కేటాయించడంలో మాత్రం వెనకంజ వేస్తుందన్నారు. ప్రతిపక్ష హొదాను కొనసాగిస్తున్న నాయకులు పరువు కోసం పాకలాడుతున్నారా ప్రజా సేవ కోసం పోరాడుతున్నారా తేల్చుకోలేకపోతున్నారన్నారు. అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి సవరణకోసం వివరించిన సమస్యల అంశాలను మినహాయిస్తే మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు వివరణలు తప్ప మిగతా చర్చంతా నిరూపయోగంగా కొనసాగినట్లు తెలంగాణ ప్రజలు భావిస్తున్నారన్నారు. పేద ప్రజలకు మేలు చేయాల్సిన క్రమంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ అభివృద్ధి ఎటు పోయింది అంటూ ప్రశ్నించారు. వరంగల్ ఇందిరా మహిళా శక్తి సభలో మహిళలను కోటేశ్వరాలను చేస్తానని మాట ఇచ్చిన ప్రభుత్వ పెద్దలు 35 వేల కోట్ల రూపాయల వడ్డీలేని రుణాలను ఎందుకు చెల్లించలేకపోతున్నారన్నారు. మహిళా భృతి,నిరుద్యోగ భృతి,ఇవ్వకపోయినప్పటికిని వికలాంగులకు ఇచ్చిన హామీలు మాత్రం పూర్తిగా తొక్కేస్తున్నారన్నారు. వికలాంగులను మోసగించిన ప్రభుత్వం మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. స్వార్థ ప్రయోజనాల కోసం రాజకీయం చేస్తున్న నాయకులను తెలంగాణ ప్రజలు అతి జాగ్రత్తగా పసిగడుతున్నారన్నారు. ప్రతి నాయకుని దగ్గర నుండి మొదలుకుంటే నమ్మకస్తులైన అనుచరులు తెలంగాణ ప్రజల్ని తెలంగాణ సమాజాన్ని మోసగించి వ్యాపారాలకు పాల్పడుతున్నారన్నారు.ప్రభుత్వ పాలనంత ప్రజాసేవను కొనసాగిస్తున్నట్లు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారే తప్ప అనుకున్న స్థాయిలో ప్రజలకు మేలు చేయలేకపోతున్నారన్నారు. ఎండాకాలం నీటి ఎద్దడిని అధిగమించి తెలంగాణ ప్రజలకు మంచినీటి సౌకర్యాన్ని ఏ రకంగా కల్పిస్తారో దాని కోసం ప్రభుత్వం తీసుకుంటున్న జాగ్రత్తలు ఏమిటో తెలంగాణ ప్రజలకు ఇప్పటికీ స్పష్టత లేదన్నారు. వ్యాపారాలలో జరిగిన అవకతవకల వల్ల ప్రభుత్వ పక్షం ప్రతిపక్షం ఒకరి మీద ఒకరు కేసులు వేసుకుంటుండే సరిపోతుంది తప్ప ప్రజలకు న్యాయం చేద్దామనే ఆలోచన పక్కన పెడుతున్నారన్నారు. భారత రాజ్యాంగాన్ని గౌరవిస్తూ కొనసాగించాల్సిన అసెంబ్లీ సమావేశాలను ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా ప్రజా పాలనకు వ్యతిరేకంగా కొనసాగిస్తూ ప్రభుత్వం, ప్రతిపక్షం వాళ్లకు వాళ్లే గౌరవాన్ని పోగొట్టుకుంటూ ప్రజాక్షేత్రంలో పలుచనవుతున్నారన్నారు. అసెంబ్లీ సమావేశాల కోట్ల రూపాయల ఉపయోగం తెలంగాణ సమాజంపై ప్రభావం చూపించాలన్నారు. లేదంటే అసెంబ్లీలో జరిగిన ప్రతి సమావేశపు అంశాలపై తెలంగాణ ప్రజలను అయత్తపరుస్తూ, ఆలోచనపరులను చేస్తామన్నారు.

# 2027 నాటికి పోలవరం పూర్తి

**నిర్వాసితులను పూర్తిగా ఆదుకుంటాం**
**ఎవరికీ అన్యాయం జరగకుండా చర్యలు**
**కూటమి అధికారంలోకి వచ్చాక 829 కోట్లు జమ**
**పోలవరం నిర్వసితులతో సిఎం చంద్రబాబు**
**పనులు సకాలంలో పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు హెచ్చరిక**





**ఏలూరు,మార్చి27(జై భీమ్ న్యూస్):**

ఏపీకి జీవనాడి పోలవరం అని, ప్రాజెక్టు కోసం సర్వం త్యాగం చేసిన నిర్వాసితులకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని సిఎం చంద్రబాబు అన్నారు.. ఏలూరు జిల్లా పోలవరంలో పర్యటించిన ఆయన నిర్వాసితులతో సమావేశం అయ్యారు. పోలవరం ప్రాజెక్టు నుంచి నీళ్లు విడిచి పెట్టకముందే నిర్వాసితులందరికీ పునరావాసం పూర్తి చేస్తాం.. తర్వాతనే ప్రాజెక్టును ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులను ఏరియల్ వ్యూ ద్వారా పరిశీలించిన సీఎం నిర్వాసితులతో సమావేశమయ్యారు.. ఈ సందర్భంగా పలువురు నిర్వాసితులు ఎదుర్కొంటున్న సమస్యలు సీఎం దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. 2014లో ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక 4,311 కోట్ల పరిహారం చెల్లించామన్నారు. 2019లో వచ్చిన ప్రభుత్వం ఆ ఐదేళ్లలో ఒక్కసారి కూడా మీ గురించి ఆలోచించడం కానీ, పట్టించుకోవడం కానీ చేయలేదని... కనీసం మీ సమస్యల పట్ల ఆలోచించిన దాఖలాలు కూడా లేవన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిర్వాసితుల అకౌంట్లలో 829 కోట్లు- జమ చేశామని తెలిపారు.. 2019లో తమ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వచ్చి ఉండుంటే 2020కి ప్రాజెక్టు పూర్తయ్యేదని.. ఆలస్యం చేయడం వల్ల ఖర్చు భారీగా పెరిగిపోయిందని తెలిపారు.. 400 కోట్లతో దయాఫ్రం వాల్ కడితే వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల కొట్టుకుపోయిందని.. ఇప్పుడు మళ్లీ .990 కోట్లతో కొత్త దయాఫ్రంవాల్ నిర్మిస్తున్నాం అని వెల్లడించారు. 2027 నాటికి పునరావాసాలు పూర్తి చేస్తామని.. దళారులు, మోసగాళ్లకు అవకాశం లేకుండా చేస్తాం అన్నారు సీఎం చంద్రబాబు.. కొందరి పేర్లు తొలగించారని బాధితులు చెబుతున్నారు... విచారణ జరిపి చర్యలు తీసుకుంటామన్నారు.. పునరావాసం కల్పించిన తర్వాత మీ ఆదాయ మార్గాలు, జీవన ప్రమాణాలు పెరగడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.. వందేళ్లలో రెండువేల టీఎంసీల నీరు సముద్రంలోకి వెళ్ళింది.. 1940లో ప్రాజెక్టు కట్టాలని నిర్ణయించారు.. అది సాధ్యం కాక ధవళేశ్వరం కట్టారు.. 2004లో పనులు ప్రారంభం అయిన లిటిగేషన్ లో పడింది.. విభన చట్టంలో పోలవరం అంశం ఉండటంతో నిర్మాణం సాధ్యం అవుతుందని నమ్మకం వచ్చింది.. కేంద్రం అపుడు ఇప్పుడు చాలా సాయం అందించింది.. 2019నాటికి 73శాతం పనులు పూర్తి చేశాం.. గిన్నీస్ రికార్డు స్థాయిలో కాంక్రీట్ పనులు చేశాం.. 22 సార్లు నేరుగా, 88 సార్లు వర్చువల్ గా ప్రాజెక్టు రివ్యూలు చేశాం.. కానీ, ఇపుడు ప్రాజెక్టు చూస్తుంటే బాధగా ఉంటుంది.. ఎలా ఉండాల్సిన ప్రాజెక్టు ఎలా తయారు చేశారు.. తెలియని తనం, అహంభావంతో ప్రాజెక్టు సర్వ నాశనం చేశారని ఫైర్ అయ్యారు.. ఇకపోతే పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులను నిర్దేశిరచిన సమయంలో పూర్తిచేయని కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్ట్ లో పెట్టేందుకు వెనుకాడబోమని ముఖ్యమంత్రి హెచ్చరించారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులను పరిశీలించిన అనంతరం అధికారులు, కాంట్రాక్టర్లతో సమీక్షించారు సీఎం.. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్ట్ ను 2027 పుష్కరాలకు ముందుగానే పనులు పూర్తిచేసి జాతికి అంకితం ఇచ్చేలా లక్ష్యాన్ని నిర్దేశిరచుకోవాలన్నారు. ఇందుకుగాను కాంట్రాక్టర్లు వారికి కేటాయించిన పనులను నిర్దేశిరచిన సమయానికంటే ముందుగానే పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. మార్చి నెలాఖరుకు కాంట్రాక్టర్లకు నిర్దేశించిన పనులలో కొంతమంది కాంట్రాక్టర్లు వెనుకబడి ఉండడం, కొందరు సమావేశానికి హాజరు కాకపోవడంపై ముఖ్యమంతి స్పందిస్తూ.. పోలవరం ప్రాజెక్ట్ జాతీయ ప్రాజెక్ట్ అని దీని దృష్ట్యా పనులు పూర్తి చేయడంలో కాంట్రాక్టర్లు అలసత్వం వహించవద్దని స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తిచేసేందుకు దశలవారీగా లక్ష్యాలను నిర్దేశిస్తున్నట్లు- ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. డయాఫ్రమ్ నిర్మాణాన్ని 2025 డిసెంబర్ నాటికి పూర్తిచేయాలని, రైట్ మెయిన్ కెనాల్ కనెక్టవిటీలను జులై, 2026 నాటికి పూర్తిచేయాలన్నారు. అర్హులైన ప్రతీ నిర్వాసితులకు పూర్తిస్థాయిలో పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. పాపికొండల నుండి ధవళేశ్వరం వరకు పర్యాటకంగా హోటల్స్ ఏర్పాటు-చేయడం, పోలవరం ప్రాజెక్ట్ వద్ద ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణంతోపాటు-, పర్యాటకులను ఆకర్షించే విధంగా ప్రదేశాలను అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రాజెక్ట్ అత్యవసర పనులు నిమిత్తం 400 కోట్ల రూపాయలు, భూసేకరణ, పునరావాస కార్యక్రమాలకు అత్యవసరంగా 486 కోట్ల రూపాయలు మొత్తం 886 కోట్ల రూపాయలు అవసరం అవుతాయని ఇంజనీరింగ్ అధికారులు సీఎం దృష్టికి తీసుకువచ్చారు.

జై భీమ్
తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE



# ముంబైలో నివాసం విషయంలో వచ్చిన విభేదాలే కారణమా!

యుజ్వేంద్ర చాహల్, ధనశ్రీ వర్మ విడాకులపై చర్చ

టీమిండియా క్రికెటర్ యుజ్వేంద్ర చాహల్ ఇటీవలె తన మాజీ భార్య ధనశ్రీ వర్మతో విడాకులు తీసుకున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం అతను ఐపీఎల్‌లో పంజాబ్ కింగ్స్ జట్టు తరపున ఆడుతూ బిజీ ఉన్నాడు. అయితే.. కోర్టులో పరస్పర అంగీకరంతో విడిపోతున్నట్లు ఈ చాహల్, ధనశ్రీ ప్రకటించినప్పటికీ.. వారి విడాకులకు ఒక బలమైన కారణం ఉందనే సంచలన విషయం తాజాగా బయటపడింది. అసలు విషయం ఏంటంటే.. 2020లో చాహల్, ధనశ్రీ వర్మ వివాహం చేసుకున్నారు. అప్పటి నుంచి ధనశ్రీ హర్యానాలోని చాహల్ ఇంట్లో భర్త, అత్తమామలతోనే కలిసి ఉంటుంది. డ్యాన్స్ షోలతో పాటు ఇతర అత్యవసర పనులు ఉన్న టైమ్‌లో హర్యానా నుంచి ముంబైకి వెళ్లి వస్తూ ఉంటుంది. ఈ క్రమంలోనే మనం ముంబైలోని ఉందామని చాహల్‌ను కోరింది ధనశ్రీ. కానీ, అందుకు చాహల్ ఒప్పుకోలేదు. తన తల్లిదండ్రులతో పాటు ఇక్కడే హర్యానాలోనే ఉండాలని అనుకుంటున్నట్లు చెప్పాడు. ఈ విషయంలో ఇద్దరి మధ్య విభేదాలకు కారణం అయింది. తల్లిదండ్రులతో కలిసి హర్యానాలోనే ఉందామని చాహల్, లేదు.. మనం ముంబైలో వేరే కాపురం పెడదామంటూ ధనశ్రీ పట్టుబట్టారు. ఎక్కడ ఉండాలనే విషయంలో ఇద్దరి మధ్య ఏకాభ్రియం రాకపోవడంతో.. విడాకులు తీసుకోవాలని ఫిక్స్ అయ్యారు. అందుకోసం ఫ్యామిలీ కోర్టులో విడాకులకు అప్లై చేయగా.. వారికి కోర్టు ఆరు నెలల కూలింగ్ పిరియడ్ ఇచ్చింది. కానీ, ఫ్యామిలీ కోర్టు నిర్ణయాన్ని సవాల్ చేస్తూ.. తమకు వెంటనే విడాకులు కావాలని, తాము రెండేళ్లుగా విడివిడిగానే జీవిస్తున్నామంటూ హైకోర్టును ఆశ్రయించారు. దీంతో హైకోర్టు వీరికి విడాకులు మంజూరు చేసింది. ఇలా వేరే కాపురం పెట్టాలనే ఆలోచన ఇద్దరి మధ్య వివాదానికి కారణమై.. చివరికి విడిపోయేలా చేసిందని విశ్వసనీయ సమాచారం. అయితే విషయంపై అటు ధనశ్రీ కానీ, చాహల్ కానీ లేదా వారి కుటుంబ సభ్యులు కానీ ఈ విషయంపై స్పందించలేదు. ఇద్దరు పరస్పర అంగీకారంతోనే విడిపోతున్నట్లు విడాకుల పిటీషన్‌లో పేర్కొన్నారు.



# ఒక్క తప్పిదమే మా ఓటమిని శాసించింది

రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ రియాన్ పరాగ్




బ్యాటింగ్ వైఫల్యమే తమ ఓటమిని శాసించిందని రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ రియాన్ పరాగ్ అన్నాడు. అదనంగా 20 పరుగులు చేయాల్సిందని అభిప్రాయపడ్డాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో గౌహతి వేదికగా జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ 8 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. ఈ మ్యాచ్ అనంతరం తమ పరాజయంపై స్పందించిన రియాన్ పరాగ్.. ప్రణాళికలను అమలు చేయలేకపోయామని చెప్పాడు. క్వింటన్ డికాక్ అసాధారణ బ్యాటింగ్‌తో తమ విజయవకాశాలను దెబ్బ తీసాడన్నాడు.'ఈ వికెట్‌పై 170 పరుగులు మంచి స్కోర్. మేం 170 పరుగుల లక్ష్యంగా బ్యాటింగ్ చేశాం. ఈ వికెట్ గురించి తెలిసే నేను దూకుడుగా ఆడే ప్రయత్నం చేశాను. కానీ మేం 20 పరుగులు తక్కువగా చేశాం. బౌలింగ్‌లో క్వింటన్ డికాక్‌ను త్వరగా ఔట్ చేయాలనేది మా ప్లాన్. కానీ అది జరగలేదు. దాంతో మేం మిడిల్ ఓవర్లలో అతన్ని ఔట్ చేయాలని ప్రయత్నించాం. కానీ అతను అసాధారణ బ్యాటింగ్‌తో విజయాన్ని లాగేసుకున్నాడు. అతనికి హ్యాట్సాఫ్. నేను నెంబర్ 3లో బ్యాటింగ్ చేయడం సంతోషంగా ఉంది. గతేడాది నేను నాలుగో స్థానంలో ఆడాను. చాలా సంతోషంగా ఆ బాధ్యతను నిర్వర్తించాను. ఈ ఏడాది మా టీమ్‌మేనేజ్‌మెంట్ మూడో స్థానంలో ఆడాలని చెప్పింది. కాబట్టి జట్టు కోరుకున్న స్థానంలో బ్యాటింగ్ చేసేందుకు నేను ప్రొఫెషనల్‌గా సిద్దంగా ఉండాలి. ఈ విషయంలో నాకు ఎలాంటి ఇబ్బంది లేదు. గతేడాదితో పోలిస్తే.. ఈ సారి మా జట్టు చాలా యంగ్‌గా ఉంది. సమష్టిగా రాణించాల్సిన అవసరం ఉంది. మేం మెరుగైన ప్రదర్శన చేస్తున్నా.. సమష్టిగా రాణించడంలో విఫలమవుతున్నాం. మేం కలిసి కట్టుగా రాణిస్తే ఫలితాలు మాకు అనుకూలంగా వస్తాయి. మేం తప్పిదాల నుంచి పాఠాలు నేర్చుకుంటాం. మళ్లీ రిపీట్ కాకుండా చూసుకుంటాం. ఫ్రెష్ మైండ్‌సెట్‌తో చెన్నైలో అడుగుపెడుతాం.'అని రియాన్ పరాగ్ చెప్పుకొచ్చాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ రాయల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 151 పరుగులు చేసింది. ధ్రువ్ జురెల్(28 బంతుల్లో 5 ఫోర్లతో 33), యశస్వి జైస్వాల్(24 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో 29) టాప్ స్కోరర్లుగా నిలిచారు. కేకేఆర్ బౌలర్లలో వరుణ్ చక్రవర్తి(2/17), మోయిన్ అలీ(2/23), హర్షిత్ రాణా(2/36), వైభవ్ అరోరా(2/33) రెండేసి వికెట్లు తీయగా.. స్పెన్సర్ జాన్సన్ ఓ వికెట్ పడగొట్టాడు. అనంతరం కేకేఆర్ 17.3 ఓవర్లలో 2 వికెట్లకు 153 పరగులు చేసి సునాయస విజయాన్నందుకుంది. క్వింటన్ డికాక్(61 బంతుల్లో 8 ఫోర్లు, 6 సిక్స్‌లతో 97 నాటౌట్) , అంగ్‌క్రిష్ రఘువంశీ(17 బంతుల్లో 2 ఫోర్లతో 22 నాటౌట్) రాణించారు. రాజస్థాన్ రాయల్స్ బౌలర్లలో వానిందు హసరంగా ఒక్కడే వికెట్ తీసాడు.

# బీసీసీఐకి బిగ్ షాక్ తగలబోతోందా?

ఆదాయంలో భారీగా కోత విధించనున్న ఐసీసీ!!

ప్రపంచంలోనే సంపన్నమైన బోర్డు భారత క్రికెట్ నియంత్రణ మండలి. ఇప్పుడు బీసీసీఐకి బిగ్ షాక్ తగలబోతోంది. ఇకనుంచి ప్రతిఏటా అంతర్జాతీయ క్రికెట్ మండలి నుంచి వచ్చే ఆదాయం భారీగా తగ్గిపోనుంది. వరల్డ్ క్రికెట్ సంఘం ఒత్తిడి మేరకు బీసీసీఐ తాను అందుకుంటున్న సింఘ బాగం వాటాను కోల్పోతుంది. ప్రపంచ క్రికెట్లో ఆదాయ పంపిణీలో అసమానతలు ఉన్నాయని..ధనిక బోర్డుకు వచ్చే వాటాను తగ్గించుకోవాలని ప్రపంచ క్రికెట్ సంఘం ఈ మధ్యే ఐసీసీకి సూచన చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే బీసీసీఐకి సమర్పిస్తున్న 40శాతం వాటాను 10శ్శానికి తగ్గించుకోవాలని సూచించింది డబ్ల్యూసీఏ. అయితే ఈ విషయంపై ఐసీసీ చైర్మన్ జైషా, పాలక మండలి ఇంకా నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఐసీసీ తర్వాత ప్రపంచ క్రికెట్లో బీసీసీఐ పెద్దన్నలా వ్యవహరిస్తున్న విషయం తెలిసిందే. ఈ మధ్యే పాకిస్తాన్ వేదికగా జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీలో టీమిండియా మ్యాచులను దుబాయ్ లో నిర్వహించడంపై విమర్శలు కూడా వచ్చాయి. ఈ నేపథ్యంలోనే ఆదాయ అసమానతల గురించి బీసీసీఐ వాటా 30శాతం తగ్గించడం గురించి ప్రపంచ క్రికెట్ సంఘం సూచన చేయడం బీసీసీఐకి ఇప్పుడు మరింత తలనొప్పిగా మారనుంది. 2023లో దాని ఆదాయ నమూనాను సవరించింది. భారత క్రికెట్ నియంత్రణ మండలి (%దీజజ×%) 2024 నుండి 2027 వరకు ఏటా %వి%230 మిలియన్లు (రూ. 1960 కోట్లు) అందుకుంటుంది. అది %×జజ% వార్షిక ఆదాయం %వి%600 మిలియన్లు (రూ. 5140 కోట్లు)లో దాదాపు 38.50% అవుతుంది. ఆ సమయంలో ఈ చర్యను చాలా మంది విమర్శించారు. మొత్తం 11 మందిలో మరే ఇతర పూర్తి స్థాయి సభ్యునికి కూడా రెండంకెల వాటా లభించలేదు కాబట్టి. 90 కంటే ఎక్కువ మంది అసోసియేట్ సభ్యులు సంవత్సరానికి దాదాపు %వి%67.50 మిలియన్లు (రూ. 578 కోట్లు) పొందుతారు. ఐసిసి ఆదాయ వాటాను తగ్గించి, నిర్మాణాత్మక మార్పులు చేయాలని డబ్ల్యుసిఎ తెలిపింది. %జుగ్రాచీఎతీఅఎఆఅటశీ% ప్రకారం, %ఔజూ, ×జజ%ని %దీజజ×% ఆదాయ వాటాను 40% (ఖచ్చితంగా 38.50) నుండి 10%కి తగ్గించాలని కోరుతోంది. వారు ప్రస్తుత నమూనాను అధ్యయనం చేశారు. %×జజ% ఉత్పత్తి చేసే మొత్తం ఆదాయంలో 70% సంవత్సరంలో కేవలం మూడు నెలల్లోనే సంపాదిస్తున్నట్లు కనుగొన్నారు. ఇంకా, బిగ్ 3 (భారతదేశం, ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా) దేశాలు మొత్తం ఆదాయంలో 83% పంచుకున్నాయని వారు తెలిపారు. ఐసిసి ఆటను ఎలా చూస్తుందో ఆధునీకరించే తాత్కాలిక స్వతంత్ర ప్రపంచ సంస్థను ఏర్పాటు చేయాలని వారు సూచిస్తున్నారు. టెస్ట్‌లలో మాత్రమే కాకుండా అంతర్జాతీయ క్రికెట్‌లోని ఇతర ఫార్మాట్లలో కూడా ప్రమోషన్, బహిష్కరణ వ్యవస్థను తీసుకురావాలని %ఔజూ% కోరుకుంటోంది. ఐసిసి కూడా అదే చేయాలని కోరుకుంటుందని చర్చలు జరిగాయి.






# ఆర్సీబీపై ఆడటం గొప్పగా ఉంటుంది

సీఎస్కే కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్

ఐపీఎల్ 2025లో భాగంగా మరో రసవత్తర పోరుకు రంగం సిద్ధమవుతోంది. సీఎస్కే - ఆర్సీబీ జట్లు హెూరాహెూరీగా తలపడనున్నాయి. ఈ సందర్భంగా సీఎస్కే కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్.. మ్యాచుకు ముందు కీలక కామెంట్స్ చేశాడు. ఆర్సీబీ స్టార్ విరాట్ కోహ్లితో తలపడితే ఎలా ఉంటుందో వివరించాడు.జియోస్టార్ స్టార్ నహీ ఫార్‌లో రుతురాజ్ గైక్వాడ్ మాట్లాడుతూ.. "ఆర్సీబీతో మ్యాచ్ ఆడేందుకు నిజంగా ఎక్సైటింగ్ గా ఉన్నాను. ముఖ్యంగా ఆర్సీబీ కొత్త కెప్టెన్ రజత్ పటీదార్ పై ఆడేందుకు రెడీగా ఉన్నాను. రజత్ పటీదార్ ను సారథిగా ఎంపిక చేసి ప్రకటించినప్పుడు వెంటనే నేను అతడికి మెసేజ్ చేసి అభినందించాను. మేం గత కొన్నేళ్లుగా మంచి స్నేహితులుగా ఉన్నాం. ఒకరినొకరు బాగా తెలుసు. పైగా ఆర్సీబీ బలమైన జట్లలో ఒకటి." అని చెప్పుకొచ్చాడు. ఆ తర్వాత విరాట్ కోహ్లితో తలపడటం ఎలా ఉంటుందో వివరించాడు సీఎస్కే కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్. "వాళ్లు ప్రతిఏడాది గొప్పగానే చేస్తారు. ఈ ఏడాది కూడా గొప్పగానే ప్రారంభించారు. అయితే ప్రత్యర్థి జట్టులో విరాట్ కోహ్లి ఉంటే, బరిలోకి దిగి ఆడుతుంటే, అతడితో మరింత తలపడాలనే ఆసక్తి ఎక్కువగా ఉంటుంది. మ్యాచ్ ఆసక్తికరంగా ఉంటుంది. చాలా కాలం నుంచి అతడు అద్భుతంగా ఆడుతున్నాడు. ఆర్సీబీ, దేశం తరపున నిలకడగా అద్భుతంగా ఆడుతున్నాడు. కాబట్టి ఆర్సీబీపై ఆడటం గొప్పగా ఉంటుంది. అందుకే ముంబయి ఇండియన్స్ తర్వాత మేం అత్యంత ఎక్కువ ఆసక్తిగా ఎదురుచూసే రెండో మ్యాచ్ ఇదే" అని రుతురాజ్ పేర్కొన్నాడు.

# సన్‌రైజర్స్‌ను అడ్డుకోవడానికి ప్రత్యర్థులకు ఆకాశ్? చోప్రా సూచనలు

గత ఐపీఎల్ సీజన్? నుంచి సర్?రైజర్స్? హైదరాబాద్? జట్టు అన్?స్టాపబుల్?గా దూసుకెళ్తోంది. అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్, హెన్రిచ్ క్లాసిన్, నితీశ్? కుమార్ రెడ్డి వంటి ప్లేయర్లు 2024లో అద్భుతంగా రాణించారు. అయితే ఇప్పుడు స్టార్ హిట్టర్? ఇషాన్? కిషన్? రాకతో జట్టు మరింత ప్రమాదకరంగా తయారైంది. 2025 సీజన్?లో తొలి మ్యాచ్?లోనే రాజస్థాన్? రాయల్స్?ను చిత్తు చేసింది ఎస్?ఆర్?హెచ్?. రాయల్స్?కు 286/6 టార్గెట్ హైదరాబాద్? ఇచ్చింది. ఈ జట్టులోని టాప్? ఆరుగురు ప్లేయర్లు 200 లేదా అంతకంటే ఎక్కువ స్ట్రైక్? నమోదు చేశారు.ఇషాన్ కిషన్? 47 బంతుల్లో 106 పరుగులు సాధించగా, ట్రావిస్ హెడ్ 31 బంతుల్లో 67 పరుగులు చేశాడు. అభిషేక్ (24), హెన్రిచ్ (34), నితీష్ (30), అనికేత్ వర్మ (7) దూకుడుగా బ్యాటింగ్ చేశారు. రాజస్థాన్? ఎంత ప్రయత్నించినా 242/6 స్కోరు చేసి 44 పరుగుల తేడాతో మ్యాచ్‌ను కోల్పోయింది. గురువారం లఖ్?నవూ సూపర్ జెయింట్స్?తో మ్యాచ్? జరుగుతున్న నేపథ్యంలో సన్?రైజర్స్?పై భారత్? మాజీ క్రికెటర్? ఆకాశ్? చోప్రా ఆసక్తికరవ్యాఖ్యలు చేశాడు. ఎస్?ఆర్?హెచ్? బ్యాటర్లపై స్ట్రైక్? రేటుపై ఆశ్చర్యం వ్యక్తం చేశాడు. సన్?రైజర్స్?ను అడ్డుకోవడానికి ప్రత్యర్థులకు పలు సూచనలు చేశాడు. "ఎవరు అలా (క్రికెట్) ఆడతారు? ఆ జట్టు బ్యాటర్ల స్ట్రైక్ రేట్ల గురించి సన్?రైజర్స్ ఓ వీడియోను అప్‌లోడ్ చేసింది. వారిలో ఒక్కరికి కూడా 200 కంటే తక్కువ స్ట్రైక్ రేట్ లేదు. వారందరూ 200 మార్కును తాకుతున్నారు. టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ చేయడం %బూ+%కి మంచిది. ఎల్?ఎస్?జీ పరుగులు చేసి ఎస్?ఆర్?హెచ్?పై ఒత్తిడి పెంచాలి. సన్?రైజర్స్?ను పరీక్షించగల ఏకైక మార్గం అదే. ఎందుకంటే వారు ముందుగా బ్యాటింగ్ చేస్తే, మీకు ఎలాంటి అవకాశం ఇవ్వరు" అని అన్నాడు.



# గేయ్ మార్చేసిన ధన్య బాలకృష్ణ

ధన్య బాలకృష్ణ.. తెలుగు ప్రేక్షకులకు సుపరిచితమే.. టాలీవుడ్, కోలీవుడ్ ఇండస్ట్రీల్లో ఎన్నో చిత్రాల్లో సహాయ నటిగా కనిపించింది. చాలా కాలంగా తెలుగులో కనిపించలేదు. ఇప్పుడు మరోసారి తెలుగులో సినిమా చేసి మెప్పించనుంది. ధన్య బాలకృష్ణ నటించిన బాపు సినిమా ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ధన్య బాలకృష్ణ ఎక్కువగా సైడ్ రోల్స్ చేసింది. పేరుకు సైడ్ క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా నటించినా తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపును సంపాదించుకుంది నటి ధన్య బాలకృష్ణ. సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు, సాఫ్ట్‌వేర్ సుధీర్ వంటి చిత్రాలతో తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకుందీ ముందుగుమ్మ. నటన, అందంతో ఆకట్టుకుంటూ మంచి గుర్తింపు సంపాదించుకుంటుంది. వరుస అవకాశాలను సొంతం చేసుకుంటూ దూసుకెళుతోంది. తెలుగులో సాఫ్ట్ వేరు సుధీర్, నేను శైలజ, రాజు గారి గది, కార్బన్ వంటి చిత్రాల్లో నటించి గుర్తింపు తెచ్చుకుంది. అటు వెండితెరపైనే కాకుండా డిజిటల్ ప్లాట్ ఫాంలోనూ పలు వెబ్ సిరీస్ చేస్తూ రాణిస్తోంది. అలాగే సోషల్ మీడియాలోనూ యాక్టివ్ గా ఉంటుంది ఈ చిన్నది తాజాగా దాన్యబాలకృష్ణ ఫోటోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. ధన్య బాలకృష్ణ ఫోటోల పై నెటిజన్స్ రకరకాల కామెంట్స్ చేస్తున్నారు. హీరోయిన్స్ ను మించిన అందం మీది అంటూ కుర్రాళ్ళు కామెంట్స్ చేస్తున్నారు.



## నితిన్‌కు క్షమాపణలు చెప్పిన ఆది పినిశెట్టి

టాలీవుడ్ యూత్ స్టార్ నితిన్ నటించిన తాజా చిత్రం రాబిన్ హుడ్. ఛలో, భీష్మ చిత్రాలను తెరకెక్కించిన వెంకీ కుడుముల ఈ సినిమాకు దర్శకత్వం వహించారు. ఎక్స్‌ట్రార్డినరి మ్యాన్ తర్వాత నితిన్ తో మరోసారి జత కట్టింది శ్రీలీల. అలాగే ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ డేవిడ్ వార్నర్ ఈ సినిమాలో క్యామియో రోల్ పోషించనున్నాడు. ఇక కేతిక శర్మ స్పెషల్ సాంగ్ లో సందడి చేసింది. ఇప్పటికే అన్ని హంగులు పూర్తి చేసుకున్న రాబిన్ హుడ్ సినిమా మార్చి 28న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో నితిన్ సినిమాకు ఆల్ ది బెస్ట్ చెప్పాడు మరో నటుడు ఆది పిని శెట్టి. అదే సమయంలో ఒక విషయంలో తనను క్షమించాలని నితిన్ ను కోరాడు. ఈ మేరకు ఆది పినిశెట్టి చేసిన ట్వీట్ ఇప్పుడు వైరలవుతోంది. గత నెలలో ఆది పినిశెట్టి హీరోగా నటించిన శబ్దం సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇంటెన్స్ హారర్ థ్రిల్లర్ గా తెరకెక్కిన ఈ సినిమాలో లక్ష్మీ మేనన్ హీరోయిన్ గా నటించింది. ఆకట్టుకునే కథా, కథనాలు, విజువల్స్, బీజీఎమ్ ఇలా శబ్దం సినిమాలో చాలా పాజిటివ్ అంశాలు ఉండడంతో ఆడియెన్స్ ను బాగానే మెప్పించింది. అయితే శబ్దం సినిమా రిలీజ్ టైమ్ లో నితిన్ ఒక ట్వీట్ చేశాడు. ఆది పినిశెట్టితో పాటు శబ్దం మూవీ యూనిట్ కు ఆల్ ది బెస్ట్ చెబుతూ సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టాడు. అయితే తన సినిమా ప్రమోషన్ల లో బిజీగా ఉన్న ఆది పినిశెట్టి నితిన్ ట్వీట్ కు రిప్లై ఇవ్వలేకపోయాడట. ఈ క్రమంలోనే నితిన్ సినిమా రాబిన్ హుడ్ సినిమా రిలీజ్ నేపథ్యంలో ఆది పినిశెట్టి ట్వీట్ పెట్టాడు. నితిన్ కు సారీ చెబుతూ రిప్లై ఇచ్చాడు. 'ఇంత లేట్ అయినందుకు సారీ. అప్పుడు శబ్దం సినిమా రిలీజ్ టైమ్ లో ఇష్యూ ఉండడం వల్ల సరిగ్గా స్పందించలేకపోయాను. ఇంత లేటుగా రిప్లై ఇస్తున్నందుకు సారీ' అని ట్వీట్ చేశాడు. అలాగే నితన్ రాబిన్ హుడ్ సినిమా యూనిట్ కు ఆల్ ది బెస్ట్ కూడా చెప్పాడు ఆది పినిశెట్టి. ప్రస్తుతం ఈ ట్వీట్ కూడా నెట్టింట వైరలవుతోంది.

## ఎన్టీఆర్‌తో తెలుగులో మాట్లాడిన జపాన్ అభిమాని

టాలీవుడ్ అగ్ర కథానాయకుడు జూనియర్ ఎన్టీఆర్ ప్రస్తుతం దేవర ప్రమోషన్స్‌లో బిజిగా ఉన్న విషయం తెలిసిందే. ఈ చిత్రం జపాన్‌లో మార్చి 28న గ్రాండ్‌గా విడుదల కాబోతుంది. ఈ సందర్భంగా మూవీ ప్రమోషన్స్ కోసం జపాన్ వెళ్లిన తారక్ అక్కడి మీడియాతో ప్రమోషన్స్‌లో పాల్గొంటున్నాడు. అయితే ప్రమోషన్స్ అనంతరం అభిమానులను కలుసుకున్న తారక్‌కి ఒక లేడి అభిమాని షాక్ ఇచ్చింది. ఆమె తారక్ వద్దకి వచ్చి.. తారక్ అన్న నేను ఆర్ఆర్ఆర్ సినిమా చూసి తెలుగు నేర్చుకున్నాను. నేను మీతో తెలుగులో మాట్లాడలని రెండు ఏండ్ల నుంచి ఈ తెలుగు బుక్‌ని పట్టుకుని తిరుగుతున్నాను. మీరు నా లైఫ్‌కి స్ఫూర్తి.. అని ఆమె చెప్పాగా.. తారక్ మాట్లాడుతూ.. మీరు మా అందరికీ పెద్ద స్ఫూర్తి అంటూ ఆ అభిమానికి ఆటోగ్రాఫ్‌ని ఇచ్చిన వీడియోను పంచుకున్నాడు. నేను జపాన్ వెళ్లిన ప్రతిసారి నాకు అందమైన జ్ఞాపకాలను అందిస్తుంది. కానీ ఈసారి పరిస్థితి కాస్త భిన్నంగా ఉంది. ఒక జపనీస్ అభిమాని నాతో సినిమా చూసిన తర్వాత తెలుగు నేర్చుకున్నానని చెప్పడం నన్ను నిజంగా కదిలించింది. సినిమా, భాషల పట్ల ప్రేమికుడిగా ఉన్న నాకు, ఒక సినిమా రెండు సంస్కృతుల మధ్య సేతువుగా పనిచేసి, ఒక అభిమానిని ఒక కొత్త భాష నేర్చుకునేలా ప్రేరేపించడం అనేది నేనెన్నటికీ మరచిపోలేని విషయం. భారతీయ సినిమా ప్రపంచవ్యాప్తంగా ప్రయాణిస్తూ ఇలాంటి అద్భుతాలను సృష్టిస్తుండటం మరోసారి దాన్ని జరుపుకోవడానికి కారణం అయింది. జపనీస్ అభిమాని నాతో తెలుగులో మాట్లాడినప్పుడు, ఆమె కళ్లలో పట్ల ఉన్న ఆరాధన.. తెలుగు భాష పట్ల ఆమె చూపిన అంకితభావం నన్ను ఆశ్చర్యంలో ముంచెత్తాయి. ఒక సినిమా కేవలం వినోదం కోసం మాత్రమే కాకుండా, భాషలను, సంస్కృతులను కలపడానికి ఇంతటి శక్తిని కలిగి ఉంటుందని ఆ క్షణంలో నేను గ్రహించాను. ఇది నా జపాన్ పర్యటనలోనే అత్యంత ప్రత్యేకమైన అనుభవంగా మిగిలిపోయిందంటూ తారక్ రాసుకొచ్చాడు.





## వరుస సినిమాలతో హిట్ కొట్టేస్తున్న రష్మిక

ఒక్కో సినిమాకు రూ.10 కోట్లు
ఆమె కారు ఖరీదే రూ. 2 కోట్లు

నేషనల్ క్రష్ రష్మిక మందన్నా.. ప్రస్తుతం వరల్డ్ వైడ్ మారుమోగుతున్న పేరు. యానిమల్, పుష్ప 2 సినిమాతో బ్లాక్ బస్టర్స్ అందుకున్న ఈ బ్యూటీ.. ఇటీవలే ఛావా సినిమాతో మరో విజయాన్ని ఖాతాలో వేసుకుంది. దీంతో గత రెండేళ్లలో మూడు పాన్ ఇండియా చిత్రాలకు ఏకంగా రూ.3 వేల కోట్లకు పైగా వసూళ్లు రాబట్టి సరికొత్త రికార్డ్ క్రియేట్ చేసింది. అంతేకాదు.. ప్రస్తుతం తెలుగుతోపాటు హిందీలోనూ వరుస సినిమాల్లో నటిస్తూ బిజీగా ఉంది ఈ అమ్మడు. ఇటీవలే సికందర్ సినిమాతో అడియన్స్ ముందుకు వచ్చింది. ఏఆర్ మురుగదాస్ దర్శకత్వంలో సల్మాన్ ఖాన్ నటించిన ఈ మూవీకి మంచి రెస్పాన్స్ వస్తుంది. ఇదిలా ఉంటే.. ఇటీవల పోర్బ్స్ నివేదిక రష్మిక సంపాదనను బయటపెట్టింది. ఫోర్బ్స్ నివేదిక ప్రకారం.. రష్మిక ఆస్తులు రూ.66 కోట్లకు పైగా ఉన్నట్లు సమాచారం. అలాగే ఒక్కో సినిమాకు దాదాపు రూ.10 కోట్ల వరకు వసూలు చేస్తుందట. ఇదిలా ఉంటే.. సాధారణంగా సినీరంగంలో హీరోహీరోయిన్స్ ఖరీదైన స్వాంకీ కార్లలో దిగడం కొందరు బాలీవుడ్ స్టార్లకు సాధ్యం అని భావిస్తాం.. తాజాగా నేషనల్ క్రష్ సైతం ఖరీదైన కారుకు ఓనర్ అయ్యింది. ఇటీవలే ఆమె మెర్సిడెస్ బెంజ్ ఎస్ 450ని కొనుగోలు చేసింది. ఈ కారు ధర దాదాపు రూ.2 కోట్లకు పైగా ఉంటుందని టాక్. నిజానికి సినీతారలకు ఆటోమొబైల్స్ పట్ల ఆసక్తి ఎక్కువగా ఉంటుంది. చాలా మంది తారలు రోల్స్ రాయిస్, లంబోర్గినీ, మే బ్యాక్ వంటి ఖరీదైన కార్లలో సందడి చేస్తుంటారు. ఇక ఇప్పుడు రష్మిక సైతం లగ్జరీ కారులో షికారు చేస్తూ ఎక్కడా తగ్గడం లేదు. ప్రస్తుతం రష్మిక గ్యారేజీలో 5 రకాల లగ్జరీ బ్రాండ్ కార్లు ఉన్నాయి. ఈ కార్ల కోసం కోట్లాది రూపాయలను వెచ్చిస్తోంది.